వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 31, మార్చి 2025 16 పేజీలు



## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. నెలరోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

16లో..



వరస ఎన్ కౌంటర్లు... లొంగుబాట్లతో సతమతం

మావోయిస్టు ఉద్యమానికి భారీ నష్టం..

బీజాపూర్ లో 50 మంది మావోయిస్టులు లొంగుబాటు



2 లో..

# అంతర్మధనంలో అన్నలు

ములుగు జిల్లా క్రైం, మార్చి 30 (ప్రభాతవార్త) : రెండు దశాబ్దాల పాటు బస్తర్ దండకారణ్యాన్ని ఎదురు లేకుండా తమ కనుసన్నల్లో పాలించిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. వరుస ఎన్ కౌంటర్లు లొంగుబాట్లతో వందల మంది పార్టీ సభ్యులను మిలీషియా సభ్యులను గ్రామ కమిటీలను కొల్పోతుంది.. ఇటువంటి పరిస్థితి లో ఉద్యమాన్ని దండకారణ్యం నుండి నడిపించాలా లేక ఇతర ప్రాంతాలకు వలస( సేఫ్ జోన్ ) కి కొంతకాలం తలదాచుకోవాలి అన్న ఆలోచనలో మావోయిస్టు పార్టీ ఇన్నట్లు తెలుస్తుంది.వలస వెళ్లడమా ఇక్కడే ఉండి ఉద్యమాన్ని ఎదుర్కోవడమా మావోల దారెడు అన్న ఆలోచన సానుభూతిపరుల్లో అభిమానుల్లో అలోచన రేకెక్తిస్తుంది.. దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమం తగ్గుముఖం పట్టే సంకేతాల మధ్య ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. 50 మంది మావోయిస్టులు తమ ఆయుధాలను వదిలి భద్రతా దళాలకు లొంగిపోయిన ఘటన సంచలనం గా మారింది. వీరిలో ప్రధానంగా ఏరియా కమిటీ సభ్యులు శిలిబితి ( పిపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ) శిలిబితి బెటాలియన్ 01 !! కంపెనీ 02, 07 సభ్యులు.నేషనల్ పార్క్ ఏరియా కమిటీకి చెందిన తిదిలీ స్థాయి నాయకులు ఉన్నారు.లొంగిపోయిన మావోయిస్టులపై 68 లక్షల రివార్డు ఉంది.లొంగుబాటుకు ప్రధాన కారణాలను చూస్తే భద్రతా దళాల ఒత్తిడి ఒకవైపు ,కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు మరో వైపు.అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాలుమావోయిస్టు పార్టీలో విభేదాలు ..

16లో..





2 లో..

అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాటారంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన మంత్రి

పోలీసు అధికారులను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు

## బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదు..

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త: మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాత సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతను పెడదోవ పట్టిస్తున్న మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌ల నియంత్రణపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేదిలేదన్నారు.

## మతసామరస్యం, భక్తి భావానికి ప్రతీక రంజాన్

నెల్లికుదురు, ప్రభాతవార్త: పండుగ, పర్వధినం అంటే 'శుభవేళ' ఉత్సవసమయం అనిఅర్ధం.ఈ పండుగలు మనజీవనస్రవంతిలో బాగమైన పండుగలు జాతియతకు, సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి.పండుగ అనేది ఏ మతానికి చెందినదైనా దానిలో శుభసంకేతం దాగి ఉండి సర్వమానవాళికి హితాన్ని భోదిస్తుంది. ముస్లీంలు పవిత్రంగా జరుపుకునే 'రంజాన్'సైతం హితాన్నే భోదిస్తుంది. ముస్లీంలు చాంద్రమాన కేలండర్‌ను అనుసరిస్తారు. చాంధ్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ క్యాలేండర్‌లోని తొమ్మిదవ నెల 'రంజాన్' దీనిని ముస్లీంలు అత్యంత పసవిత్రంగా భావిస్తారు.

నెలవంకతో పవిత్రమాసం రంజాన్ ప్రారంభం...

ఉపావాసదీక్షలు, సందడి చేయనున్న ఇఫ్తార్ విందులు

# అంతర్మధనంలో అన్నలు

మొదటిపేజీ తరువాయి

అవిశ్వాసం పెరుగుతున్న కారణాలు ప్రధానంగా మావోయిస్టు పార్టీ కి వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ప్రధానంగా పోలీసులు ఆదివాసి గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిస్థితి ప్రోగ్రాం లాంటి నిర్వహించడమే కాకుండా మావోయిస్టులకు సహకరించొద్దని జనజీవన స్రవంతిలో మావోయిస్టు కలవాలని ఇంటికి వెను తిరగాలని ప్రచారం రూపొందుకోవడం ప్రధానంగా ఈ లొంగుబాటులకు కారణంగా కనిపిస్తుంది.ఇప్పటి వరకు ప్రభుత్వ అధికార గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 656 మంది మావోయిస్టులు అరెస్టు కాగా346 మంది లొంగుబాట్లు జరిగాయి.141 ఎదురు కాల్పుల్లో మృతి చెందారు.ఈ ఏడాది 2025 (జనవరిమార్చి) వరకు 153 మంది అరెస్టు 157మంది లొంగిపొయారు. 83 ఎదురు కాల్పుల్లో మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మావోలొంగుపొయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో బస్తర్ ఐజి సుందర్ రాజ్ మాట్లాడుతూ ఇది ప్రభుత్వ పునర్వాస విధానం మరియు భద్రతా దళాల విజయమని చెప్పారు. మావోయిస్టుల లొంగుబాటుతో ఆ ప్రాంతంలో శాంతి నెలకొనటానికి ఇది మంచి సూచన అని పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని భవిష్యత్తులో వీరికి మరిన్ని పునరావాస పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు.భద్రతా వ్యూహాలు భవిష్యత్ ప్రణాళికలు చూస్తే ప్రభుత్వం మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేస్తూ కొత్త పోలీస్ శిబిరాలను ఏర్పాటు చేస్తోంది. మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించేందుకు, విద్య, వైద్యం, రహదారుల నిర్మాణంపై దృష్టి పెట్టింది.కాగా మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు..ఇటీవల మావోయిస్టు పార్టీ ఛత్తీస్గఢ్ కమిటీ కేంద్ర కమిటీ.జగన్ లో పేరుతో వరుస లేఖలు.. అలాగే పోలీసు వాహనాలు ముఖ్యంగా బీజాపూర్ జిల్లా గొర్ల అడవి ప్రాంతంలో పోలీసు వాహనంపై ఐడి దాడి సంచలనంగా మారింది మరోవైపు లేఖలో మైనర్లు సైతం మావోయిస్టు పార్టీ వైపు చూస్తున్నారని. నవరత్నం మావోయిస్టు పార్టీకి అవసరమని అలాగే రిక్రూట్మెంట్లు సంబంధించి.. ముఖ్యంగా ట్రైనింగ్ చేస్తున్న మావోయిస్టుల వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారటం మావోయిస్టు పార్టీ వ్యూహం ఏంటనేది కొంత అనుమానాలు దారి తీస్తుంది అయితే మావోల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచిస్తూ దండకారణ్యంలోకి భద్రతా బలగాలు దూసుకెళ్తున్నాయి. భద్రత బలగాలు 2026 మార్చి 30 కల్లా మావోయిస్టు పార్టీ రూపురేఖలు లేకుండా చేస్తామని మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటనతో భద్రత బలగాలు అడవుల్లో భారీగా సోదాలు నిర్వహిస్తున్నాయి.. ఐతే ఐదు ఆరువేల మందికి పైగా అడుగడుగున అడవిని జలవబడుతున్నాయి అంటే భద్రతా బలగాలు ఏ రీతిలో మావోయిస్టులపై విరుసుకు పడుతున్నాయంటే అర్థం అవుతుంది.అందుకు ఈ మధ్యకాలంలో జరిగిన వరస ఎన్ కౌంటర్లే ఉదాహరణ. ఏదైనాప్పటికీ వరుస ఎన్కౌంటర్లు వరుస లొంగుబాట్లు వరుస అరెస్టుల తో మావోయిస్టు పార్టీ కి భారీ నష్టం వాటిల్లుతుందని చెప్పవచ్చు.

# పండుగ వేళ విషాదం..

## అతివేగంతో చెట్టును ఢీకొన్న బైకు సంఘటనలో ఇద్దరు దుర్మరణం




**చిల్పూర్, మార్చి 30 ప్రభాతవార్త :**
నూతన సంవత్సర ఉగాది పండుగ వేళ వారి కుటుంబంలో విషాదాన్ని నింపింది... బైకు చెట్టునుఢీకొన్న సంఘటనలో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం రాత్రి నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ నవీన్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామ ప్రభుత్వ పాఠశాల ముందు తరిగొప్పులకు వెళ్లే రోడ్డులోని సీ టర్నింగ్ వద్ద అతివేగంతో బైక్ చెట్టును ఢీకొంది. ఈసంఘటనలో ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన ఎర్ర దిలీప్(25), స్టేషన్ఘన్పూర్ మండలకేంద్రానికి చెందిన చింత క్రాంతికుమార్ (24)లు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నవీన్కుమార్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంలో గాయపడిన ఇద్దరు క్షతగాత్రులను ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలో ఇద్దరు మృతిచెందినట్లు తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మతసమరస్యం, భక్తి భావానికి ప్రతీక రంజాన్

మొదటిపేజీ తరువాయి

దీనికి ప్రధాన కారణం దివ్యపవిత్ర ఖురాన్గ్రంధం ఈ మాసంలోనే ఆవిర్భవించింది అనేది నానుడి. క్రమశిక్షణ, ధాతృత్వం, ధారి ్మక చింతనల కలయికే 'పవిత్ర రంజాన్' పర్వధినం విశిష్టత. ముస్లీంలు పవిత్రంగా భావించే రంజాన్ నేటితో ప్రారంభం అవుతుంది.ప్రారంబానికి ముందు ఒకరోజు నెలవంక ధర్శనం చేసుకుని సూర్యోధయానికి ముందే ఉపవాసధీక్షలు ప్రారంబించే అనవాయితీ కొనసాగుతుంది.ముస్లీం సహోదరులు వయో,లింగభేదాలు లేకుండా పాటించే కఠోరుపవాస ధీక్షల వెనుక ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయనేది నిజం.తెల్లవారుఝామున 'సహార్పేరిట' భోజనం ముగించుకుని అప్పటినుండే ఉపవాసధీక్షలు ప్రారంభించి సాయిత్రం ఇఫ్తార్తో ధీక్షను విరమించి ఆపై తిరిగి భోజనం చేస్తారు.ఈ సారి మండుటెండల్లో రంజాన్ ఉపవాసధీక్షలు ప్రారంభ ం కావడం విశేషం.దీక్ష సమయంలో కటోర నియమాలు పాటించడంతోపాటు ప్రతిరోజు ఐదుసార్లు నమాజ్ చేస్తారు.ప్రతిసెకన్కూడ అల్లాహ్ను స్మరిస్తూనే తమ విధులు నిర్వాహణల్లో నిమగ్నమౌతు ముస్లీం పవిత్రమాసాన్ని గడుపుతారు.

ప్రవంచవ్యాప్తంగా ఉన్న దాదాపు వందకోట్లాది ముస్లీంలు సాంప్రధాయసిద్దంగా ఆచరించే పవి త్రమాసం రంజాన్ ఉపవాసాల పండుగగా ప్రసిద్ది.ఈ నెల రోజులపాటు ఉపవాసాలు ఉండి పేదవారి ఆకిలిగుర్తెరుగుతూ ఆపై రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటారు.మతసామరస్యానికి,భక్తి భావానికి ప్రఖ్యాతిగాంచిన విశిష్టమైన శుభప్రధమైన రంజాన్మాసానికి స్వాగతం పలుకడానికి షాబాన్మాసం నుండే అన్ని విధాలుగా ముస్లీంలు చంధ్రదర్శనాన్ని బట్టి ఈమాసం 29లేక 30రోజులపాటు కొనసాగుతుంది.

### రంజాన్లో ముస్లీంల మనోనిగ్రహం.....

రంజాన్ పండుగ మాసానికి వెనుక విశిష్ట ప్రాధాన్యత ఉంది.'రమ్' అంటే అరాబిక్బాషలో 'కాలడం' అనే అర్ధాన్ని పెద్దలు విశ్లేషిస్తారు.ఈనెల రోజుల ఉపవాస దీక్షలో శరీరాన్న శుష్కింపచేయడం ద్వార ఆత్మప్రక్షాళనతో సర్వపాపాలు సమచిపోతాయని ముస్లీం విశ్వాస ం.ఈ క్రమంలోనే కామ,క్రోద,లోభ,మోహా,మద,మాత ్సర్యాలు అదుపులో ఉంటాయిని,దీనికితోడు మనోనిగ్రహం కలుగుతుందని విశ్వసిస్తారు. మానవుడలో ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ, కర్తవ్యనరాయణత్వం, న్యామార్గనుసరణం, ఆర్ధికసమానత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం తదితర ఉత్తమ గుణాలు అలవడుతాయని చెబుతారు.ఈ అలవాటు చేసెందకు దేవుడైన అల్లాహ్ ప్రతియేడు మానవజాతికి రంజాన్మాసాన్ని ప్రసాధించాడని ముస్లీంలు భావిస్తారు.

### ఆకలిబాదను తెలిపి,గుర్తెరిగి తీర్చేదే రోజా....

రంజాన్ ఉపవాస దీక్షగా వ్యవహరించే 'రోజాను' అరబిక్ బాషలో సౌమ్సియామ్ అని అంటారు.సౌమ్ అంటే మానుకొనుట, ఆపుట, ఆగుట, ఉండుట అనే అర్థాలు వస్తాయి.ఉపవాసిని 'సాయమ్' అంటారు.ఇస్లామియా పరిభాషలో ప్రభాతపూర్వ సమయం నుండి సూర్యాస్థమయం వరకు అన్నపానీయాలు త్యజించటం ఈ ఉపవాస ధీక్షల పరమార్థంగా పేర్కొంటారు.ఈ ఉపవాసధీక్షల వలన నిర్మలమైన,నిశ్చలమైన భక్తిభావం ఏర్పడటమే కాకుండా,ఆకలితో అల్లాడే దీనజనుల కష్టాలను స్వయంగా ఉపవాసధీక్షల ద్వార గుర్తించే అవకాశం లబిస్తుందని ముస్లీంల భావన.

### రంజాన్ మాసములో ప్రత్యేకతలివే...

రంజాన్ మాసంలో సహృదయంతో దైవభక్తి ఒక సత్కారం చేసే వ్యక్తికి ఇతర మాసాల్లో చేసిన విధి(ఫరజ్)కి పుణ్యఫలం లబిస్తుంది.ఒక విధిని నిర్వహిస్తే ఇతర మాసాల్లో లభించే 70విధులకు సంబందించిన పుణ్యఫలాలను ప్రసాధిస్తాడంటారు.దివ్యఖుర్ఆన్ అవతరించిన ఈ మాసంలోనే హజ్రత్ మూసా అలైకు తైరాత్గ్రథం హజ్రత్ ఈసా ఆలైకు గ్రంధం ప్రసాధింపబడింది.

### ఉపవాసల్లో శాస్త్రీయమైన ఉపయెగాలెన్నో....

రంజాన్ మాసంలో ఉపవాస ధీక్షలు దైవభక్తికోసమే కాకుండా ఆరోగ్యరీత్యా కూడ మేలైనదిన వైధ్యశాస్త్రం సైతం తెలుపుతుంది.ఉపవాస ధీక్షలో పగలంతా ఆహారం తీసుకోకపోవడం వలన కొంతకాలం జీర్ణవ్యవస్థకు విశ్రాంతి లబించి క్రమభద్దీకరించబడుతుందంటారు.మిత ఆహారానికి అలవాటు పడటంతో రోగనిరోదక శక్తి పెరుగుతుంది.పగలు కనీసం నీరు కూడ తీసుకొకపోవడంతో వలన శరీరంలోని వివిధ రసాల ఉత్తత్తి క్రమబద్దీకరించబడుతుంది.ఉపవాసాల అనంతరం తగినస్థాయిలో పలాలు,మంసకృత్తులు తీసుకోవడం వంటివి చేయడం వలన ఈ ఉపవాసధీక్షలో రక్తపోటు కొల్లస్ట్రాల్ తగ్గిస్తుందని వైధ్యులు చెప్తుతుంటారు.

**ఖర్జూరంతో ధీక్ష విరమణ :** ఈ పవిత్రరంజాన్ మాసంలో తెల్లవారుఝామున సహార్ సమయంలో ఉపవాసధీక్షలు చేపట్టె ముస్లీంలు సూర్యస్తసమయం తరువాత ఇఫ్తార్ దీక్షవిరమణ సంధర్భంలో ఖర్జూరం తప్పనిసరి తీసుకుంటారు.ప్రవక్త హజ్రత్ మహ్మద్ ఖర్జూరం పండ ్లతొనే ఉపవాసధీక్ష చేశారని ముస్లీంల విశ్వాసం.అందుకే ఖర్జూరం పండ్లతో దీక్షను విరమించడం పవిత్రకార్యంగా వారు భావిస్తారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన పువ్వాళ్ళ

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 30 ప్రభాత వార్త**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లు ప్రతి ఏటా డివిజన్ పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా తోఫా పంపిణీ చేస్తారు. అందులో భాగంగా 46వ డివిజన్ ముస్లిం కుటుంబాలకు కార్పొరేటర్ తయారు చేయించిన రంజాన్ తోఫాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం సంతోషదాయకమని తెలిపారు. అందరూ సోదర భావంతో మెలిగి పరోపకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆశ్రిఫ్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, నాయకులు కాటం కొమరయ్య, దేవర వెంకన్న, శనిగరం ఉప్పలయ్య, బాల్దే నాగేశ్వరరావు, కాటం యాదయ్య, అచ్చిని వెంకటేశ్వర్లు, గోనెల రవిశంకర్, చంద్రమ్మ, ఉపేంద్రమ్మ, గోనెల సునీత, చల్లా రమేష్, గోనెల రవిశంకర్, మీరా సాహెబ్, మీర్జా అజీజుల్లా బేగ్, మస్తాన్, కన్నం రమేష్,కేసోజు వీరాచారి, బుంగ శ్రీనివాస్, ఎరుకనబోయిన వెంకటేశ్వర్లు, షేక్ జానీమియా, పగిళ్ళ బుచ్చిబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో తొంగిచూసిన షెవ్వాల్ నెలవంక

## నేడు ఈద్ఉల్ఫితర్ పర్వదినం

**ఖమ్మం కల్చరల్ మార్చి 30 ప్రభాతవార్త**

పరమ పవిత్రంగా భావించే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు ఆదివారం సాయంత్రం షవ్వాల్ నెలవంక కనిపించడంతో ఈద్ ఉల్ ఫితర్ ను సోమవారం జరుపుకుంటారు. గత నెల రోజులుగా ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కఠోక ఉపవాస దీక్షలు పాటించారు. మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయాన్నే నిద్రలేచి స్నానాలు ఆచరించి ప్రతి ఒక్కరూ చక్కగా కొత్త బట్టలు తొడుక్కొని ప్రవక్త సూచించిన విధంగా 3 నుంచి 5 ఖర్జురాలను తిని పాలు తాగి కలిసికట్టుగా నగరంలోని ఈద్గా మైదానానికి చేరు కుంటారుచేసుకుని ఈద్ ముబారక్ అని చెప్పుకుంటారు. బంధుమిత్రులను తన ఇంటికి ఆహ్వానించి సేమియా పాయసం అందిస్తారు మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ వేడుకల్లో హిందూ ముస్లింలు పాల్గొనడం విశేషం

# ఉగాది సందర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఖమ్మం కల్చరల్ మార్చి 30 ప్రభాతవార్త :**

ఉగాది పర్వదినాన స్థానిక ప్రభాత్ టాకీస్ రోడ్డు రామాలయం ఎదురుగా గల శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో స్వామివారికి పంచామృతాభిషేకము , సహస్ర నాగవల్లి దళార్చన , విశేష పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ విశేష పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తాంజనేయ స్వామి వారిని సేవించి తీర్థప్రసాదాన్ని తీసుకొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారని దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ గట్టు హరీష్ శర్మ తెలిపారు . ఆయురారోగ్యాలతో , సిరి సంపదలతో , ఆనందోత్స వంగా ఈ సంవత్సరం అంతా కొత్త కాంతులతో విరజిల్లాలని ఆకాంక్షి స్తూ భక్త యావత్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు . విశ్వావసుఖి నామ సంవత్సరం అనగా ఇది విశ్వ+వసు అనే 2 పదాల కలయిక . ఖివిశ్వం వాసయతిఖి అంటే విశ్వాసానికి నివాసాన్ని కలిగించినవాడు భగవంతుడు అని అర్థం . ఈ పేరు మహావిష్ణువుకూ వర్తిస్తుందని , శుభకారకుడైన శ్రీహరి పేరిట ఉన్న ఈ ఏడాది అందరిలో సంతోషాన్ని , ప్రేమానురాగాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో భక్తులు వసంత కుమార్ పంతంగి అశోక్ , దేవ దత్తు , వంశీకృష్ణ , అనిల్ కుమార్ , వాత్సల్య హాస్పిటల్ డాక్టర్ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు .

జయశంకర్ వార్త

# విజయవంతమైన జాతీయ మహాసభలు

## మే 20న దేశవ్యాప్త సమ్మె

*భూపాలపల్లి, మార్చి 30, ప్రభాతవార్త*

ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ 11వ జాతీయ మహాసభలు ఈనెల 28,29,30 తేదీలో జార్ఖండ్ రాష్ట్రం రాంచీ లో విజయవంతంగా ముగిశాయని భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల కార్మికులు కేంద్ర ప్రభుత్వం విధానాల వల్ల నష్టపోతున్నారని, ఈ మహాసభలలో ఈ విధానాలపై సుధీర్ఘంగా చర్చించటం జరిగిందన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ కోల్ ఇండియాలో అమలు చేస్తున్న అగ్రిమెంట్లను సింగరేణిలో అమలు చేయకపోవడం మరియు సింగరేణిలో దీర్ఘకాలికంగా పెండింగ్ సమస్యలపై చర్చించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో



బొగ్గు సంస్థల పరిరక్షణతో పాటు కార్మికుల పలు సమస్యలపై చేయబోయే ఆందోళనలకు పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు . కేంద్ర ప్రభుత్వం కార్మికులకు చట్టబద్ధంగా ఉన్న హక్కులను లేకుండా బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని ఈ విధానాలకు నిరసనగా మే 20న ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు బొగ్గు గని కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ముగ్గురు, ఆఫీస్ బేరర్స్, వర్కింగ్ కమిటీ ఎనిమిది మందిని సింగరేణి నుండి ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. జాతీయ అధ్యక్షులుగా శ్రీవత్సవ, జాతీయ ప్రధాన కార్యదర్శిగా డిడి రామానందం ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సింగరేణి నుండి ఉపాధ్యక్షులుగా తుమ్మల రాజారెడ్డి, కార్యదర్శులుగా మంద నరసింహారావు, అల్లి రాజేందర్లతో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులుగా మెండే శ్రీనివాస్, మేదరి సారయ్య, విజయగిరి శ్రీనివాస్, కంపేటి రాజయ్య, కుంట ప్రవీణ్ కుమార్ , వెంగళ శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, కొంపేటి రాజయ్య, సుమన్ , వెంగల శ్రీనివాస్ ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నుండి సీతామహాలక్ష్మి ్త, దబ్బేటి లక్ష్మీ ్త పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు అన్నదానం

*భూపాలపల్లి, మార్చి 30, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామానికి చెందిన కేటీకే ఒకటవగని జనరల్ మజ్దూర్ అజ్మీర లహరి రమేష్ దంపతుల కుమారుడు లిహాన్ష రెండవ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఆత్మీయత సేవా సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణ కాలనీ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని దివ్యాంగులకు సీట్లు అన్నదానం పంపిణీ చేశారు. లహరి రమేష్ ఆశ్రమణి నిర్వాహకులు రజిత ఆత్మీయత సేవా సొసైటీ అధ్యక్షులు మహేందర్ పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

*చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష ్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండగ సందర్భంగా ఉగాది పచ్చడి ఆరగించారు. గ్రామ ప్రజలు, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో విరాజిల్లాలని అధ్యక్షుడు బుర్ర లక్ష ్మణ్ గౌడ్ అన్నారు.

## చెల్పూర్ లో పండగపూట విషాదం

### గణపురం మత్తడిలో లో మునిగి యువకుడు మృతి

*గణపురం మార్చి 30 ప్రభాతవార్త*



గణపురం మండలంలో ఉగాది పండుగ వేళ విషాదం చోటు చేసుకుంది. చెల్పూర్ గ్రామానికి చెందిన ఎల్దండి విజయ్ (26) స్నేహితులతో కలిసి మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు మత్తడిలో స్నానానికి వచ్చారు. ఈ క్రమంలో చిన్న మత్తడిలో కాలు జారీ పడిపోయాడు. విజయ్ కి ఈత రాకపోడంతో పాటు బండ మధ్యలో ఇరుక్కు పోవడం తో మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రేఖ అశోక్ ఘటనా స్థలానికి చెరుకొని రెస్క్యూ టీంను రప్పించి మృత దేహాన్ని బయటకు తీసి, పోస్ట్ మార్టం నిమిత్తం భూపాలపల్లి ప్రధాన హాస్పిటల్ కు తరలించారు. మృతుడు విజయ్ హైదరాబాదులో ప్రవేటు కంపెనీలో జాబ్ చేస్తున్నాడని తెలిసింది. కాగా, పండగకి స్వగ్రామానికి వచ్చిన విజయ్ సరదాగా ఈత కోసం వచ్చి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఉగాది పండుగ రోజు విజయ్ మరణించడంతో చెల్పూర్ గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

## మండలంలో ఘనంగా ఉగాధి వేడుకలు

*దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త*

మండలంలోని 34 గ్రామాల్లో విశ్వవాసు నామ సంవత్సర ఉగాధి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గృహాలు శుభ్రం చేసుకొని చిన్నాపెద్దలు తలంటు స్నానాలు చేసి శడ్రుచులతో తయారు చేసిన ఉగాధి పచ్చడిని, బక్షాలను ఆరగిస్తారు. విశ్వవాసు నామ సంవత్సర ఉగాధి శుభాకాంక్షలు తెలుసుకున్నారు.

## ఉగాది పర్వదినం సందర్భంగా కోటగుళ్లలో గోమాతలకు పూజలు

### స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ

### భారీగా తరలివచ్చిన భక్తులు

*గణపురం మార్చి 30 ప్రభాతవార్త*



ఉగాది పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం గోశాల గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారిని కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## వాసవి కళ్యాణ మండపంలో పంచాంగ శ్రవణ పటనం

*నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త*



పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కమిటి అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ అధ్యక్షతన బ్రహ్మశ్రీ అయినవోలు కృష్ణమూర్తిశర్మ పండితులచే పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంజిత్ డాన్స్ అకాడమీ వారు కళాప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వవసు నామ సంవత్సరంలో తమ తమ రాశి ఫలితాలను వారు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ రమేష్, తోట బాలభాస్కర్‌గుప్తా, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, అంచూరు కృష్ణమూర్తి, నాగమల్ల కృష్ణమూర్తి, పిన్నా రామనాథం, గర్రెపల్లి శ్రీనివాస్, బాదం విజయ్, రాయపూడి హరికృష్ణ, మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి, శ్రీరామ్శ్వరయ్య, దొడ్డ రవీందర్‌ద, అనంతుల రామనారాయణ, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు సుభిక్షంగా సంతోషంగా జీవించాలి !!

### ఉగాది సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు

*భూపాలపల్లి, మార్చి 30, ప్రభాత వార్త*




హన్మకొండ తమ నివాసం నుండి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఉగాది తెలుగువారి నూతన సంవత్సరాది అని, కొత్త ఆశయాలతో, అభివృద్ధితో, శాంతి, సుభిక్షతలు సమృద్ధిగా ఉండేలా ఈ సంవత్సరం అందరికీ శుభకరంగా మారాలని ఆకాంక్షి ంచారు. ఈ రోజు పంచాంగ శ్రవణం, పూజలు, మంగళకర కార్యాలు నిర్వహించడం ఆనవాయితీ. ముఖ్యంగా ఉగాది పచ్చడి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఇది షడ్రుచులతో కూడినది కావడం వల్ల జీవితంలోని అన్ని అనుభవాలను సమన్వయంతో స్వీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. ఈ ఉగాది సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ ఉగాది పండగ నుండి కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోష కరమైన విషయం.అభివృద్ధి కార్యక్రమాలతో భూపాలపల్లి నియోజక వర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, శుభఫలితాల నూతన సంవత్సరం కావాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ఆకాంక్షి ంచారు.

## గ్రూప్ I ఫలితాల్లో గోపి కృష్ణకు 70 ర్యాంకు

### అభినందించిన కుటుంబ సభ్యులు, స్నేహితులు

### గుంటూరు పల్లికి వన్నెతెచ్చిన గోపికృష్ణ

*చిట్యాల, మార్చి 30 ప్రభాతవార్త :*



మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన వెల్ది గోపికృష్ణ గ్రూపు 1 లో రాష్ట్రస్థాయిలో 70 ర్యాంకు సాధించి, గ్రామా నికి వన్నెతెచ్చాడు. వెల్ది విజయ లక్ష్మి ్త, నాగేశ్వరరావు దంపతుల పెద్ద కుమారుడైన గోపికృష్ణ గ్రూప్ 1 కు ప్రిపేర్ అయ్యాడు. ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్రస్థాయి 70 వ ర్యాంకు సాధించాడు. ఈ మేరకు ఆదివారం తన స్నేహితులు, కుటుంబ సభ్యు లు గాజర్ల అశోక్, శాఖమూరి రవి, అందే కుమార్, గోపికృష్ణ ను కలిసి శాలువాలతో సన్మానించారు. ఇదిలా ఉండగా సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు గ్రామస్తులు గోపికృష్ణను అభినందించారు.

# కాటారం వార్త

# రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-దత్తాత్రేయ ఆలయంలో పూజలు చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

-స్వగ్రామం ధన్వాడలో నాగలి పట్టి దున్నిన మంత్రివర్యులు

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంత్రి స్వగ్రామమైన కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. దత్తాత్రేయ స్వామి ఆవరణలో ఆవులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు వ్యవసాయ క్షేత్రంలో అలంకరించిన దుక్కిటెడ్లను పూజించి పలుగు



నాగలి పట్టి సాగుబాటు చేశారు. ఉగాదితో ఆరాంభమైన నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ లబ్దిపొంది అందరూ ఆనందంగా ఉండాలని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మహదేవపూర్ పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతయ్య, కాటారం, మహదేవపూర్ మాజీ ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, బాన్సోద రాణిబాయి-రామారావు, నాయకులు భూపెల్లి రాజు, కొట్టె ప్రభాకర్, ఆత్మకూరి కుమార్ యాదవ్, చల్ల జక్కిరెడ్డి, వెంకట రెడ్డి, కామిడి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జేపిఎస్‌లను రెగ్యూలర్ చేయాలని మంత్రికి వినతి

-సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త



ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపిఎస్‌లుగా మార్చి రాష్ట్రంలో ఉన్న జేపిఎస్‌లందరినీ రెగ్యూలర్ చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు కరుణాకర్, సృజన్, కాటారం డివిజన్ అధ్యక్షులు వేణు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఎఫెక్టివ్ డేట్ ఇవ్వడంపై మంత్రిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కోంటున్న సమస్యల గురించి మంత్రికి వివరించినట్లు తెలిపారు. ఈమేరకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించి సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు.

## పండగ పూట విషాధం

-ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన ఇల్లు

-నిరాశ్రయులై రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబం

-స్థంభంపల్లి(పిపి)లో చోటు చేసుకున్న ఘటన

మహముత్తారం, మార్చి 30, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పండగ పూట విషాధం నెలకొంది. మండలంలోని స్థంభంపల్లి(పిపి) గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఇల్లు ఆహుతైంది. వివరాల్లోకి వెళితే..మహముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పిపి) గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రగిరి చిన్నయ్య ఇల్లు అగ్నికి ఆహుతైంది. ఆదివారం ఉదయం 8:30నిమిషాలకు విద్యుత్ హైలోడ్ రావడంతో ఇంట్లో ఉన్న కూలర్ కాలిపోయి ఇంట్లో ఉన్న సామాగ్రి, నిత్యవసరాలు మొత్తం కాలి బూడిదై పోయాయి. సంఘటన జరిగిన నేపథ్యంలో ఇంట్లో ఎవరూ కూడా లేకుండా ఆరుబయట పనులు చేసుకుంటుండంతో పెద్ద పెనుప్రమాదం తప్పింది. హఠాత్తుగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో ఇంట్లో దాచుకున్న సుమారు రూ.2లక్షలు కాలిబూడిదై పోయినట్లు బాధిత కుటుంబం బోరున విలపిస్తు తెలిపారు. దీంతో నిరాశ్రయులై నిరుపేద కుటుంబం రోడ్డున పడింది. మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి నిరుపేద కుటుంబానికి సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమంలో జనగామ బీజేపీ నాయకులు

లింగాలఘణపురం, మార్చి 30 ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ పరిధిలోగల జిల్లా బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రపార్టీ నాయకులతోపాటు జనగామ జిల్లా బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది ప్రత్యేక పూజలు పంచాంగ శ్రవణాలు

నర్మెట, మార్చి 30 ప్రభాతవార్త :



విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను నర్మెట మండల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గుమ్మాలకు మామిడి తోరణాలతో అలంకరించి షడ్రుచులు తీపి, పులుపు, వగరు, చేదు, ఉప్పు, కారం పానకాలను, భక్షాలను పులిహోర తదితర పిండి పదార్థాలను దైవాలకు నైవేద్యంగా సమర్పించి ప్రసాదాలు స్వీకరించారు. నూతన వస్త్రాలు ధరించి ఆలయాలలో ప్రత్యేక పూజలు పాల్గొన్న భక్తుల పంచాంగ శ్రవణం చేశారు. మండలకేంద్రంతో పాటు వెల్దండ హన్మంతాపురం, మచ్చుపాడు, అమ్మాపురంలలో పురోహితులు ప్రయాగ నాగభూషణ శర్మ, కోకిల నాగేంద్ర శర్మ, ప్రణయ్ శర్మ భక్తులు లక్ష్మయ్య, జోగి పర్తి ఉపేందర్, మహేశ్వర మురళి, సత్యనారాయణ, కాశెట్టి ఐలయ్య, ఎర్రబోయిన రామచంద్రం, వంగ రవి, కొంపల్లి భాస్కర్, చిర్రా వెంకట్ రెడ్డి, తీగల రామారావు, నీలమ్మ, కవిత, లచ్చుమ్మ, బాలమ్మ, రామానుజమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవాసు నామ ఉగాది వేడుకలు

తరిగొప్పుల, మార్చి 30 ప్రభాతవార్త :

విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది పంచాంగ శ్రవణం మండల కేంద్రంలోపాటు పలు గ్రామాల్లోని ఆలయాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో చెన్నకేశవ స్వామి దేవాలయాలలో బ్రాహ్మణులు చెప్పాలా సతీష్ శర్మ సోమేశ్వర శర్మ బృంగిమటం పరమేశ్వరయ్య శివాజీ సమక్షంలో ప్రజలకు పంచాంగ రాశి ఫలాలను చదివి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 4న జరిగే జాబ్‌మేళా వాయిదా

జనగామ టౌన్, మార్చి 30 ప్రభాతవార్త :

హన్మకొండలోని గిరిజన భవన్‌లో నిర్వహించే గిరిజన జాబ్‌మేళాను వాయిదా వేయడం జరిగిందని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్రామిశ్రా ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోగల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఏప్రిల్, 4వ తేదీ శుక్రవారం రోజున ఉదయం 10గంటలకు గిరిజన భవన్, హన్మకొండలో నిర్వహించే జాబ్‌మేళాను వాయిదా వేయడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం ద్వారా పరకాల నియోజకవర్గంలో ఏప్రిల్ 4వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని, అందుకుగాను హన్మకొండ గిరిజన భవన్‌లో నిర్వహించే గిరిజన జాబ్‌మేళాను వాయిదా వేయడం జరిగిందని ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు గమనించగలరని ఈసందర్భంగా ప్రకటన ద్వారా తెలియచేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి, బెల్లయ్య నాయక్ పాలాభిషేకం

లంబాడ భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చడం హర్షనీయం

వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవీంద్ర నాయక్

ప్రభాత వార్తా సుబేదారి:



తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి లంబాడ భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు ఏక గ్రీవ తీర్మానం చేసిన కేంద్రానికి పంపిన సందర్భంగా ఆదివారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లో వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ ఛైర్మన్ లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్య నాయక్ చిత్రపటానికి పాలాభిషేకంతో అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర నాయక్ మాట్లాడుతూ భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగుఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం.ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం రాష్ట్రంలో 40 లక్షలు ఈ దేశంలో 15 కోట్ల మంది బంజారా నాయకులు సంతోషంగా ఉందన్నారు,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య తిరుపతి నాయక్ , లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాథోడ్ పందు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఈద్ ఉల్ ఫితర్

## ముగిసిన ఉపవాస దీక్షలు

## ముస్తాబైన ఈద్గాలు

## ప్రత్యేక ప్రార్థనలకు సిద్ధమైన ముస్లింలు

**( పరకాల ప్రభాత వార్త)** రంజాన్ మాసాన్ని పుర స్కరించుకుని నెల రోజులుగా ఉపవాసాలు ఉన్న ముస్లింలు నేడు పరకాల డివిజన్ వ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నారు. సామరస్య భావాలకు, సమున్నత జీవన విధానానికి ప్రతీకగా, పరస్పర ప్రేమ, శాంతి, సహనాన్ని ప్రబోధించిన రోజుగా భావించే ఈద్ఉల్ఫితర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఈద్గాలను ముస్తాబు చేశారు. నిరుపేదలకు విస్మరించకూడదనే తాఖీదును అనుసరించి ప్రతి ముస్లిం తనకు తోచిన మేరకు ఫిత్రా(దానం) ఇస్తారు. పేద, ధనిక వ్యత్యాసం లేకుండా కుటుంబ సభ్యులందరి తరపున ఫిత్రా చెల్లించాలనే వారి ఫర్జ్ (నియమం). రంజాన్ చివరి ఉపవాసం రోజు నెలవంక చూశాక ఈద్ నమాజ్ కు వెళ్లే ముందు ఫిత్రా చెల్లిస్తారు. పండుగ రోజున ముస్లింలు ఉదయమే స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈద్గాల్లో ప్రార్థనల అనంతరం మత పెద్దల సందేశాలను శ్రద్ధగా వింటారు. ఆలింగనాలు చేసుకుని పరస్పర శుభాకాంక్షలు (ఈద్ముబారక్) తెలుపుకుంటారు.

**సర్వం సిద్ధం....**రంజాన్ పండుగ ఏర్పాట్లకు పరకాల పురపాలక సంఘం, ఆయా గ్రామాల్లో అధికారులు, ముస్లిం మత పెద్ద లు, ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు చేశారు. ప్రార్థనలు చేసేందుకు ఈద్గాల వద్ద చదును చేయించారు. నీళ్ల, టెంట్లలాంటి ఏర్పాట్లు చేపట్టారు. ప్రత్యేక ప్రార్థన కోసం ముస్లింలు భారీగా హాజరుకానున్నారు. అలాగే ఎమ్మెల్యే, ఇతర హిందూ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం పాల్గొని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేయనున్నారు.. ఈ కారణంగా పోలీసులు సైతం బందోబస్తు ఏర్పాట్లు చేపట్టనున్నారు. మొత్తం మీద పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకొనేందు కు ముస్లింలు సిద్ధమయ్యారు.

**మార్కెట్ లో సందడి...**పరకాల పట్టణంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని సందడి నెలకొన్నది. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం సోమవారం ఈద్- ఉల్-ఫితర్ నిర్వహిం చుకునేందుకు ముస్లింలు సిద్ధం అవుతున్నారు. పండుగ సామగ్రి కొనుగోలుకు ముస్లింలు అధిక సంఖ్యలో తరలిరావడంతో దుకాణాలు కళకళలాడాయి. ఈ పండుగకే ప్రత్యేక మైన పాయసం తయారీకి అవసరమైన వేయించిన సేమియా ప్యాకెట్లు, ఎండు ఫలాల దుకాణా లు రద్దీగా కనిపించాయి. వస్త్ర దుకాణాలు, సుర్మా, టోపీల దుకాణాలు జనంతో కిక్కిరిశాయి. రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకొనేందుకు కొనుగోలు ముమ్మురంగా చేస్తున్నారు.




## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు.. కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాత వార్తా సుబేదారి:*



రంజాన్ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సహోదరులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సా హాలతో రంజాన్ పండుగను జరుపు కోవాలని రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కలెక్టర్ అభిలాషించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముస్లీం సహోదరులందరూ నిష్ఠతో తమ ఆరాధ్య దైవాన్ని ఆరాదీస్తు ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఇది వారి ఉపవాస దీక్షలకు ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్

*పరకాల మార్చి 30 (ప్రభాత వార్త)*



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని పరకాల పురపాలక సంఘం 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలకుర్తి గోపీ దంపతులు దర్శించుకున్నారు. ఆదివారం వేకువజామున తిరుమల చేరుకున్న గోపీ దంపతులు శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.పట్టణ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరుగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబం ధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదినమన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని.. వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని చెప్పారు.

# బాబోయ్..ఎండలు

## వారం రోజుల్లో ముదిరిన ఎండలు

## జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

**(పరకాల ప్రభాత వార్త)**భానుడు ఉగ్రరూపం ప్రదర్శించడంతో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం మార్చి నుంచే ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎప్పుడు జనంతో కిక్కిరిసి పోయో రోడ్లన్నీ ఎండ తీవ్రతలో జనం లేక బోసిపోయాయి. ఎండ నుంచి ఉప శమనం పొందేందుకు ప్రజలు శీతల పానియాలను ఆశ్రయిస్తు న్నారు. పరకాల డివిజన్ లో ఎండలు మరింత మండి పోతున్నాయి. రెండు రోజుల వ్యవధిలోనే ఒక్క సారిగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు సెల్సీయస్ పెరుగడం గమనార్హం. ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 40 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 20.4 డిగ్రీలు నమోదైంది. దాహార్తిని తీర్చుకునేందుకు జ్యూస్ సెంటర్లు, శీతల పానియాల విక్రయ కేంద్రాల వైపు పరుగులు తీశారు. పరకాల పట్టణంలోని రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. తప్పనిసరి పరిస్థితిలో పనులకు వెళ్లాల్సి వస్తే రక్షణగా టోపీలు, గొడుగులు, కండువాలు తలపై కప్పుకొని బయటికి వస్తున్నారు. కార్మికులు, వ్యవసాయ పనులకు వెళ్లే వారు ఎండల వేడిమి తాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ గురుకుల పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

*రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 30*



పథకంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయపర్తి నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా సోషల్ వెల్ఫేర్ గురుకుల వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీమతి అపర్ణ గారు హాజరై రాయపర్తి గురుకుల పాఠశాల శిలీలీలీ। పథకానికి ఎంపిక కావడం హర్షదాయకం అని పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడానికి మన గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించడం జరిగింది.గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాల కల్పన జరిగినందుకు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వివిధ నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బుర్రకథ ద్వారా సమాజం లో జరుగుతున్న హత్యాచారాలు, మొబైల్ వల్ల పిల్లలకు జరిగే అనర్థాలు వివరించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ ప్రోగ్రాంలో లో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ రాష్ట్రాల సాంప్రదాయ నృత్యం అబ్బురపరచింది. మార్వల్ ఆర్ట్స్ లో విద్యార్థుల ప్రతిభ ఆశ్చర్య చకితులను చేసింది వివిధ రకాల పోటీలలో గెలిచిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ. సరిత, ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినాన భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు



**మార్చి 30, ప్రభాతవార్త బాలసముద్రం :** స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆదివారం ఉదయం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు హనుమకొండ నగరంలోని శ్రీ భద్రాకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో నూతన అభివృద్ధి సాధించాలని, హనుమకొండ జిల్లా ప్రజలందరూ కూడా అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకున్నారు. హనుమకొండ జిల్లా ప్రజలకు స్వస్తిశ్రీ శ్రీమత్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ కుమార్, జక్కుల రవీందర్ యాదవ్, కాజీపేట తహసిల్దార్ భావ్ సింగ్, నాయకులు మాడిశెట్టి రాజ్ కుమార్, గన్నారపు కమల్, పి. సదానందం, గద్దల శివ, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి, బెల్లయ్య నాయక్ కి పాలాభిషేకం

### లంబాడ భాషను భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చడం హర్షనీయం..

### వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవీంద్ర నాయక్..

**మార్చి 30, ప్రభాతవార్త బాలసముద్రం :** తెలంగాణ ప్రభుత్వం గోర్ బోలి లంబాడ భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేందుకు ఏక గ్రీవ తీర్మానం చేసిన కేంద్రానికి పంపిన సందర్భంగా ఆదివారం హన్మకొండ అంబేద్కర్ జంక్షన్ లో వరంగల్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు తేజావత్ బెల్లయ్య నాయక్ చిత్రపటానికి పాలాభిషేకంతో అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర నాయక్ మాట్లాడుతూ భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగుఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం రాష్ట్రంలో 40 లక్షల ఈ దేశంలో 15 కోట్ల మంది బంజారా నాయకులు సంతోషంగా ఉందన్నారు,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భుక్య తిరుపతి నాయక్ , లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ నాయక్, యూత్ కాంగ్రెస్ రాథోడ్ పండు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

**పరకాల మార్చి 30 (ప్రభాత వార్త)**

తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ఆదివారం పరకాల డివిజన్ లో ఘనంగా జరుపుకున్నారు. డివిజన్ వ్యాప్తంగా రైతన్నలు ఉదయాన్నే తమ తమ వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి భూమాతకు, ఎడ్లకు ప్రత్యేక పూజలు చేసి తమ వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. పరకాల పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో ఆలయాల్లో ప్రజలు అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఉగాది పచ్చడిని సేవించాలన్నారు. పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో పండితులు విశ్వావసు నామ సంవత్సర నూతన పంచాంగాన్ని భక్తులకు చదివి వినిపించారు.

# బహుళ జాతి విత్తనాల పేరుతో మోసపోతున్న గిరిజనులు

<u>మంగపేట మార్చి30, ప్రభాత వార్త.</u>

అమాయక రైతులకు బహుళజాతి నాసిరకం విత్తనాలు ఇచ్చి మోసం చేసిన వారిపై పీడీ యాక్ట్, క్రిమినల్ కేసులు పెట్టి నష్టపోయిన రైతులకు చనిపోయిన రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలనిఆదివాసీ సేన, ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వాజేడు, నుగురు, వెంకటాపురం మండలాలలో ఆదివాసి గిరిజనుల చట్టాలు గిరిజననేతరులకు చుట్టాలుగా అగుపడతున్నాయి .తక్షణమే ఆదివాసి రైతులను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి రెండు మండలాల రైతు సుమారు 400 పైగా రైతులు దాదాపు 2000 వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న బహుళ జాతి కంపెనీలు నకిలీ విత్తనాలు సిజెంట, హైటెక్, వంటి నకిలీ విత్తనాల వల్ల నష్ట పోయినటు వంటి వాజేడు వెంకటాపురం మండలాల రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వని కోరుతున్నాం అదేవిధంగా అప్పుల బాధతో చనిపోయినటువంటి ఆదివాసి రైతు కుటుంబాలకు 15 లక్షల



చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏజెన్సీ ప్రాంతంలో నకిలీ విత్తనాలు ఇచ్చిన డీలర్లపై కంపెనీలపై నామ మాత్రంగా కేసులు పెడితే సరిపోదు పీడి యాక్ట్ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టాలి అదేవిధంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 పెసా చట్టాల పగడ్బందీగా అమలు చేయాలి భవిష్యత్తులో ఇలాంటి బహుళ జాతి కంపెనీల పేరుతో వచ్చిన విత్తనాలను అమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు అడ్డుకోవాలని పోలే బోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రం

....ప్రారంభించిన చైర్మన్ కోడాలి వెంకట్‌రెడ్డి



**మర్రిగూడ,30మార్చి,ప్రభాతవార్త:** గత 17 సంవత్సరాలుగా నిరవధికంగా మండలంలో ప్రధాన కూడలిలో వేసవి చలివేంద్ర కేంద్రాలను ప్రారంభిస్తూ అదుర్స్ అనిపించుకుంటున్న హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ కొడాలి వెంకట్‌రెడ్డిని పలువురు రహదారి ప్రయాణికులు అభినందిస్తున్నారు.ఇందులో భాగంగా ఉగాదిని పురస్కరించుకొని మర్రిగూడ మండలం వట్టిపల్లి చౌరస్తాలో ఆదివారం చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించి మరింత మండల ప్రజలకు చేరువయ్యారు. ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు,ప్రైవేటు ప్రధాన కూడళ్లలో తనవంతు సహాయంగా గత కొన్నేళ్లుగా చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించి ప్రయాణికులకు ఎంతో దోహదపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర ప్రక్రియగా కొనసాగించబడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుసంధానంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పదవులు లేకున్నా ప్రజా సేవలో వెనుకడుగు వేయని కోడాలి వెంకట్‌రెడ్డిని మర్రిగూడ మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

<u>చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:</u>



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఉజ్జిని యుగేందర్‌రావు అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం గడియ గౌరారం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు నిర్వహించారు.ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసదీక్ష విరమణ ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరం ముస్లిం కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో అన్ని వర్గాల ప్రజల్లో సమానత్వం నింపే ఇఫ్తార్‌విందును తాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉజ్జిని నరేందర్‌రావు( పోస్ఆఫీస్), వరికుప్పల వెంకట్రాములు, రాజశేఖర్, పాపయ్య, శివ,రమేష్, నరేష్, నవీన్, మస్తాన్,రహీం,జానీ,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వావసు సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

....వీరమల్ల రాజుగౌడ్

**గట్టుప్పల్,30మార్చి,ప్రభాతవార్త:** ప్రజల సాంస్కృతిక జీవనంలో ఆది పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల ్లరాజుగౌడ్ అన్నారు.ఆదివారం ఉగాదిని పురస్క రించుకొని గట్టుప్పల్ మండల ప్రజలకు,అధికారులకుఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలు వ్యవసాయ పనులను ఈ పర్వదినాన ప్రారంభిస్తారని, వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని తెలిపారు.ప్రకృతితో మమేకమై సాగు,ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం, ప్రేమాభిమానాలతో పాలుపంచుకునే సబ్బండవర్గాలకు ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన అభివర్ణించారు.ఉగాది పచ్చడిమాదిరిగా జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని ఎదరుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై మానవ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతిమాతను ఆయన ప్రార్థించారు.

## ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

<u>కొండమల్లేపల్లి,30మార్చి,ప్రభాతవార్త:</u>

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడంకోసం అనేక హామీలు ఇచ్చారని, అందులో భాగంగా చేయూత పథకం ద్వారా పెన్షన్ ప్రతినెల రూ.2వేలనుండి రూ.4వేలకు పెంచి ఇస్తామని,అదేవిదంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.2500 అందజేస్తామని చెప్పి, నేడు అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు మరచారని,వెంటనే అమలు చేయాలని భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం చండూరు మున్సిపాలిటీలోని 8వ వార్డు సినిమాటాకీస్ బజార్లో ఆయన ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అర్హులకు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అదేవిదంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,రాష్ట్ర స్టడీ సర్కిల్ నాయకులు భూతరాజు శ్రీహరి, రాపోలు శ్రీను,సోమశంకర్,గండూరి శివ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్మన్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

<u>నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 30</u>

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన దోసపాటి ప్రసాద్‌కు నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం శుభాకాంక్షలు తెలిపారు.ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యేను ఆయన నివాసంలో



మర్యాద పూర్వకంగా కలుసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైనందుకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు.ఆలయ అభివృద్ధికి పాటుపడాలని, తన వంతు సహకారం కూడా అందిస్తానని అన్నారని ప్రసాద్ తెలిపారు.

# ములుగు వార్త

## మంగపేట మండలంలో ఉగాది ఉత్సవాలు

ఆలయాల్లో పంచాంగ పఠనం .



**మంగపేట మార్చి30, ప్రభాత వార్త.** మంగపేట మండలంలో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉగాది కొత్త తెలుగు సంవత్సరం కావడంతో భక్తులు ఆలయాలకు వెళ్ళి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయింత్రం పంచాంగ శ్రవణం ఉండటంతో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాల్లో ఆయా కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని పుజల్లో పాల్గొన్నారు. సాయింత్రం ఆలయాల్లో పూజారులు పంచాంగ శ్రవణం చేశారు. అదేవిదంగా మల్లూరు శ్రీ హేమాచల లక్షి ్మ నృసింహస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పూజారులు , గ్రామస్తులు గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఉరేగింపు సేవ (గ్రామ సేవ)నిర్వహించారు .గ్రామంలో గల స్వామి వారి విశ్రాంతి మండపం వద్ద పంచాంగ శ్రావణం నిర్వహించారు. మల్లూరు గ్రామస్తులు ఇతర గ్రామాల్లోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆర్టిస్టుల ఉనికి ఏది?!!

మనుగడ లేక రోడ్డున పడుతున్న కుటుంబాలు!!

ఆర్టిస్టుల జీవితాల్లో ప్లెక్సీ మంట

**( పరకాల ప్రభాత వార్త)** ఒకప్పుడు గ్రామాలు పట్టణాల్లో ఓ వెలుగు వెలిగిన ఆర్టిస్టుల జీవితాలు కొత్తపోకడ ప్లెక్సిల రాకతో మనుగడ లేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. పూర్వం రాజకీయ నాయకుల సమావేశాల్లో బ్యానర్ లు, షాపుల బోర్డులు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు తెలియజేసే బోర్డులు, ఆలయాల్లో దేవుళ్ల చిత్రపటాలు ఇలా రకరకాల పనులు ఆర్టిస్టులతోనే చేయించేవారు. అప్పట్లో డిమాండ్ ఉండేది. ఎన్నికలొస్తే వీరికి ఒక్క క్షణం తీరిక ఉండేది కాదు. నాడు ఆర్టిస్టులను సమాజంలో ఎంతో గౌరవించేవారు. నూతన పోకడలు ప్లెక్సీల మోజుల్లో క్రమక్రమంగా ఉపాధి అవకాశాలు తగ్గి నేడు కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు పనిలేకపోవడంతో ఇతర ఉపాధి మార్గాలు వెతుకుంటున్నారు. మరికొందరు ఈ వృత్తిలో కొనసాగలేక వేరే పని చేయలేక చాలీచాలని డబ్బులతో దుర్భర జీవితం గడుపుతున్నారు. ఆర్ట్ అంటే ఒక కళ తన మేధా శక్తితో చేతిలో బ్రష్ తో ఆకారాన్ని గీసి దానికి రంగులు వేసి అందంగా తయారు చేసే విధానం ఆ బొమ్మ చాలాకాలం వరకు ఉంటుంది. కానీ నేడు ప్రతిదానికి ప్లెక్సీలను వినియోగిస్తుండడంతో నిమిషాల్లోనే అవి తయారు చేసి ఇస్తుండడంతో ఆర్టిస్టుల చేతికి పనిలేక బతుకు బండి సాగలేకపోతుంది. నేడు ప్రతీ గ్రామంలో ప్లెక్సీలు వెలసి కళకళలాడుతుండగా ఆర్టిస్టుల జీవితాలు మాత్రం వెలవెలబోతున్నాయి. ప్రభుత్వం ఆర్టిస్టుల జీవితాలు బాగుపడడానికి వారికి చేయూతనిచ్చి ఉపాధి కల్పించాలని కోరుతున్నారు.

## శతాబ్ది పంచాంగ పుస్తకం ఆవిష్కరణ

**చండూరు రూరల్,30మార్చి,ప్రభాతవార్త:** పంచాంగకర్త బ్రహ్మశ్రీ పెండ్యాల హనుమంతరావు శ్రీ విశ్వావసునామ సంవత్సరం పంచాంగం 2025-26సంవత్సరం పంచాంగం పుస్తకాన్ని ఆదివారం గుండ్రపల్లిలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీడిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్,అప్పం లక్ష్మీపతి, బుర్రి సత్తిరెడ్డి, తిరుమణి కృష్ణయ్య,తిరుమణి భిక్షమయ్య, కందుల నరసింహ, భూతరాజు సత్తయ్య, కురుపాటి భూపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

ప్రత్యేక పూజలు చేసిన... ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.

ఏటూరునాగారం రూరల్,మార్చి 30, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఆదివారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వ దినాన్ని పురస్కరించుకొని స్థానిక ఏఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులతో దేవా లయానికి చేరుకొని ప్రత్యేక అర్చనలు, పూజ కార్యక్రమాలను నిర్వ హించారు. అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ ప్రత్యేక పూజలు చేసి



వారిని శేషవస్త్రాలతో దంపతులను సత్కరించారు. అనంతరం మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ కాకులమర్రి చక్రధర్‌రావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని అర్చకులు భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీ నారాయణ, సభ్యులు కత్తెర శ్రీనివాస్, లొటపెటల రాజేష్, భిక్షపతి, గాడిచర్ల సాంబయ్య, పెండ్యాల సంతోష్, బాల్య ప్రసాద్, వేణుగోపాల్ లాహోటి, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గ్రామాలకు,,,, అడ్డగోలు రోడ్లా,,,?

ఏడాది కావస్తుంది రోడ్డే పూర్తి కాలేదు,

కోట్లు వెచ్చించిన లక్ష్యం నెరవేరలే రోడ్డుపై మొరం పోశారు

వదిలేరని ఆదివాసీల ఆరోపన.పనులపేరుతో కోట్లు దుర్వి‌ని.యోగం.

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి30)** ఆదివాసీ గిరిజనులు నివశించే గ్రామాలకు నిర్మించేది అడ్డగోలు రోడ్లా? అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండలంలోని కొడిశల నుంచి లింగాలకు ప్రభుత్వం బీటీరోడ్ ను ఏడాది కిందట మంజూరి చేసింది ఆర్ అండ్ బి శాఖ ద్వార నిధులను మంజూరి చేశారని గిరిజన ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ ఈరోడ్డువైపు చూడటం లేదని, ఆర్ అండ్ బి శాఖ అదికారులు కూడ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గిరిజనులు, ప్రజాప్రతినిధులు, వార్డునెంబర్లు, మహిళ సంఘాలు రోడ్డు వద్ద నిరసన ప్రదర్శన చేశారు. కొడిశల నుంచి లింగాల దాక మొరం పోసి తారుపోయకుండా వదిలివేశారన్నారు. పోసినమొరం కూడచదును చేయలేదు. వాహనాలు బోల్తాపడటం, యాడెంట్ కావడం జరుగు తుందన్నారు. రోడ్డుపనులను పూర్తిచేయలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజనులు నివశించే గ్రామాలకు అడ్డగోలు రోడ్లా అనిప్రశ్నిస్తు



న్నారు. గిరిజనులు అంటె కంట్రాక్టర్లు అధికార్లు కుమ్మక్కైనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కోట్లాది రూపాయలతో చేపట్టిన రోడ్డుపనులను మధ్యలో ఆపివేసి వేరె మండలంలో పనులు చేయడం ఏమిటి? అని గిరిజనులు అంటు న్నారు. వారంరోజులలో లింగాల రోడ్డుపనులు ప్రారంభించక పోతె పలు గ్రామాల గిరిజనులు జిల్లాకేంద్రానికి వెళ్లికలెక్టర్ ను కలిసి పిర్యాదు చేస్తామని తెలిపారు. లింగాల రోడ్డు ద్వార బందాల, బొల్లెపెల్లి, నర్సాపురం, బోటిలింగాల, మామిడిగూడెం, దుబ్బగూడెం, అల్లిగూడెం, మరికొన్నిగ్రామాల గిరిజన ప్రజలు, రైతులు, యువకులు నిత్యం పనులకోసం తాడ్వాయి, పస్రాకు, ములుగు, వరంగల్ కు వెల్లుతుంటారన్నారు. కోట్లరూపాయలు కాంట్రాక్టర్లు పనులపేరుతో దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు

## ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలి

...కేతావత్ బిల్యానాయక్

**చింతపల్లి,30మార్చి,ప్రభాతవార్త:** ప్రజల సాంస్కృతిక జీవితంలో ఆది



పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ అన్నారు.ఆదివారం ఉగాది పండుగ సందర్భంగా తమ సొంత గ్రామమైన ప్రశాంతపురితండాలో కులదైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండిరొ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,మెరమయాడి గుడి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా బిల్యానాయక్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశిస్సులతో అందరూ అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, జగన్ నాయక్,శ్రీను,చంద్రు నాయక్, సేవ్య, హచ్య, నర్సింగ్, లాలు, గోవర్ధన్, దేవా,లక్ష్మణ్,జైపాల్ నాయక్, మెగ్యా, శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల సాధనకు ఐక్యంగా సాగాలి

... బొమ్మరబోయిన వెంకన్న



**చండూరు,30మార్చి,ప్రభాతవార్త:** జర్నలిస్టులు తమ సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని టియు డబ్ల్యూజె ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు.ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ సంఘం నాయకులు ఆదివారం చండూరులో ఆయనను కలిసి పండుగ శుభా కాంక్షలు తెలుపుతూ పంచాంగం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి అంతా ఐకమత్యంగా పని చేయాలని నిర్ణయించారు.ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ ఉపాధ్య క్షుడు ఎరుకల వంశీకృష్ణ,టియు డబ్ల్యూజె ఐజెయు నియోజకవర్గ ఉపాధ్య క్షుడు సంగెపు మల్లేష్,కోశాధికారి సంగెపు మల్లిఖార్జున్,సహాయ కార్యదర్శి కర్నాటి వెంకటేశం,గంట శ్రీను,మాదగోని శ్రీను,ఆడెపు శంకర్,పోకూరి జయకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## అతి వేగమే ప్రాణాల మీదకొచ్చిందా

అంకం పెల్లి పొలాల్లో దుర్ఘటన

గాయాలతో భయటపడిన ప్రయణికులు,

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి30)** అతివేగమె ప్రణాలమీదకు తెచ్చింది. అంటుంటారే ఇక్కడ అదేజరిగింది. మండలంలోని అంకంపెల్లి మూల మలుపు వద్దరోడ్డు ప్రమాదం ఆదివారం ఉగాది పండుగ రోజు ఉదయం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం వైపునుంచి వేగంతో కారు వచ్చింది. అంకంపెల్లి సమీపంలో మూలమలుపు వద్దకారు అదుపు తప్పింది. వేగంగా పొలాల్లోకి వెల్లి ప్రమాదం లొ పడింది.



కారువముందుబాగం నుజ్జునుజ్జైంది. దోర్సు పగిలాయి. ఇదిగమనించిన గ్రామస్తులు గాయపడిన వాళ్లను అంబులెన్స్ లొ ములుగు ఆసుపత్రికి తరలించారు. ఇందులో ప్రయణిస్తున్న వాళ్ల గాయాలతో భయటపడినట్లు తెలిసింది. ఒకవైపున పోలీసులు చెబుతూనే ఉన్నారు. వేగంగా వాహనాలు నడపవద్దని, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండి, కుటుంబ సభ్యులకు కదుపుకోత పెట్టవద్దని సూచనలిస్తున్నారు.ఉగాదివండుగ రోజున విషాదం తప్పినట్ల యిందంటున్నారు.బీరెల్లి కామారం,అంకంపెల్లి సమీపంలో మూలమలుపులు ఉంటాయి. వాహనాలు నెమ్మదిగా వెల్లితె ప్రమాదాలు తప్పుతాయని పోలీసులు సూచిస్తున్నారు. వాళ్లసూచనలు ఎవరైనా వింటేకథా, ఈచెవితొ విని,ఆచెవితొ వదిలివేయడమె అవుతుంది. ఇలాగే జరుగుతుంది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



పరకాల, మార్చి 30 (ప్రభాత వార్త)

పరకాల లోని ఎం ఎన్ రావు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉగాది పర్వదినాన అరవింద పాఠశాల 20042005 పదవ తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని అందరూ ఆస్వా దించారు. విద్యార్థులు ఒకే చోట కలుసుకొని వారి వారి పూర్వ అను భవాలను పంచుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మెమెంటో, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబమూర్తి, జగన్నాథం, సాంబయ్య, మల్లేశం, నర్సయ్య, మధు, నర్సయ్య, రవీందర్, జియావుల్, సరిత, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగాది షడ్రుచుల అనురాగ సంగమం

....చెరుకు శ్రీరాములుగౌడ్

**మర్రిగూడ,30మార్చి,ప్రభాతవార్త:** శ్రీ విశ్వావసు నామ ఉగాది షడ్రుచుల అనురాగ సంగమం అని చెరుకు శ్రీరాములు గౌడ్ అన్నారు.ఉగాది పండుగ ప్రతి ఒక్కరి కుటుంబం సభ్యుల జీవితాలలో వెన్నెల వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.కోయిలమ్మ కమనీయ రమణీయ కుహూ కుహూ కూతలో ఆనందాన్ని ఆస్వాదిస్తూ అందరి ఆదరాభిమానాలు,ఆత్మీయ అనురాగాన్ని గుండెల నిండుగా మెండుగా పొందుతూ ఈ ఉగాది రేపటి మీ భవితకు పునాది కావాలని ఆ భగవంతున్ని మనసారా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.



జనగామ వార్త

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

## - ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు

*జనగామటౌన్, మార్చి 30 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని పట్టణాలు, గ్రామ గ్రామాల్లో శ్రీ విశ్వావసు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను ఆదివారం ప్రజలు ఆనందంగా నిర్వహించుకున్నారు. ఉగాది రోజున షడ్రుచులు అనగా ఆరు రుచులతో కూడిన ఉగాది పచ్చడి తినడం ద్వారా జీవితంలో సుఖదుఃఖాలు, ప్రేమానురాగాలు, జయాపజయాలు అన్నింటినీ సమానంగా స్వీకరించాలనే అంతరార్థం ఉంది. ఉగాది పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క రకమైన భావానికి సంకేతంగా చెబుతారు. ఇందులో "తీపి" కోసం కలిపే బెల్లం ఆనందానికి ప్రతీకైతే "ఉప్పు" జీవితంలో ఉత్సాహానికి, రుచికి ప్రతీక. అదేవిధంగా "చేదు"గా ఉండే వేప పువ్వు బాధను కలిగించే అనుభవాలకు ప్రతీకైతే "పుల్ల"ని చింతపండు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు సంకేతం. కొత్త సవాళ్లకు "వగరు"గా ఉండే మామిడి ముక్కలను సహనం కోల్పోయేలా చేసే పరిస్థితులకు "కారాన్ని" ప్రతీకగా చెబుతారు. ఈ ఏడాది అన్ని రంగాలలో అందరికీ శుభాలు కలగాలని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలని, రాజకీయ రంగాల్లో అభ్యున్నతి సాధించాలని గ్రామ మండల ప్రజలు ఆయురారోగ్య భాగ్యాలతో పాడిపంటలతో అందరి భవిష్యత్తు పరిమితి చెందేలా ఉండాలని



జనగామ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో తి.న.చ. సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేయగా, పట్టణంలోని అమ్మబావి ప్రాంతంలోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో అర్చకులు వారణాసి పవన్‌శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు హాజరయ్యారు. అదేవిధంగా చిల్పూరు శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ దంపతులతోపాటు చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బచ్చన్నపేట మండలపరిధిలోని పలుగ్రామాల్లోని ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది అన్ని రంగాలలో అందరికీ శుభాలు కలగాలని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలని, రాజకీయ రంగాల్లో అభ్యున్నతి సాధించాలని గ్రామ మండల ప్రజలు ఆయురారోగ్య భాగ్యాలతో పాడిపంటలతో అందరి భవిష్యత్తు పరిమితి చెందేలా ఉండాలని అర్చకులు కార్తీక్ శర్మ, రమేష్ స్వామి ఆకాంక్షించారు. ఆదివారం పోచన్నపేట గ్రామంలో పంచాంగ శ్రవణం ను గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు సాంప్రదాయ సంస్కృతులను ఉట్టిపడేలా పంచాంగ శ్రవణం నిర్వహించారు. నర్మెట మండలకేంద్రంలో విశ్వావసు నూతన సంవత్సరం ఉగాది పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మండలకేంద్రంతో పాటు వెల్దండ హన్మంతాపురం, మచ్చుపాడు, అమ్మాపురంలలో పురోహితులు ప్రయాగ నాగభూషణ శర్మ, కోకిల నాగేంద్ర శర్మ, ప్రణయ్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది పంచాంగ శ్రవణం తరిగొప్పుల మండల కేంద్రంలోపాటు పలు గ్రామాల్లోని ఆలయాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో చెన్నకేశవ స్వామి దేవాలయాలలో బ్రాహ్మణులు చెప్యాలా సతీష్ శర్మ సోమేశ్వర శర్మ బృంగిమటం పరమేశ్వరయ్య శివాజీ సమక్షంలో ప్రజలకు పంచాంగ రాశి ఫలాలను చదివి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి డీసీపీ ప్రత్యేకపూజలు

*చిల్పూర్, మార్చి 30 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం కేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం తెలుగు సాంప్రదాయ పండుగ ఉగాది సందర్భంగా స్వామి వారికీ అర్చకులు ప్రత్యేక పూజలను ఆలయ ఈవో బి.లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా జనగామ డీసీపీ రాజ మహేంద్రనాయక్ దంపతులతోపాటు చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి అధిక భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు,జూనియర్ అసిస్టెంట్ కే,మోహన్, అర్చకులు బి.రవీందర్ శర్మ, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ కొప్పులాట..

### -సంప్రదాయాలకు అద్దంపడుతూ యువత కోలాటం

*నర్మెట, మార్చి 30 ప్రభాతవార్త :*

ఉగాది పండుగను పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంలోని పోచమ్మగుడి మర్రిచెట్టు వద్ద జడ కొప్పులపులాటను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్కకు 22రంధ్రాలు చేసి వాటి గుండా తాళ్ళను వేలాడతీసి ఆ కర్రను చెట్టుకు వేలాడదీసి 22మంది యువకులు కోలాటం ఆడుతూ తాడును జడ కొప్పుగా అల్లి తిరిగి అదే ఆటతో ఆ జడను విడదీయడమే విశేషం. గత 30సంవత్సరాలుగా ఆచారంలో భాగంగా ఆనవాయితీగా వస్తున్న ఆటను ఉగాది రోజు యువత నిర్వహించడం విశేషం. గోల్కొండ చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జడ కొప్పులాటలో కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, దేవులపల్లి భాగ్యలక్ష్మి, పులి కనకయ్య, కొలెపాక అంజయ్య, గడ్డం పులి సురేష్, మహేష్, మల్లేష్, గడ్డం మహేష్, పులి నవీన్, కొలిపాక అరవింద్, శ్రావణ్, గడ్డం మల్లయ్య, ఎల్లయ్య, సురేష్, ఆకునూరు రాజు, కొలెపాక సురేష్, మారపాక సుదర్శన్, గోల్కొండ రవి, సురేష్, కొలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా, ఉపాధి నైపుణ్యాల పెంపునకు కార్పస్‌ఫండ్

*రఘునాథపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :*



ఖిలాషాపురం గ్రామం నుండి పాదయాత్రగా రఘునాథపల్లి మండల ఎంఈఓ కార్యాలయం వరకు పాదయాత్రను ఆదివారం ఎస్ఐ డి.నరేష్ జెండా ఊపి ప్రారంభించారు. మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు వినూత్న ఆలోచన చేశారు. సొంత గ్రామంలోని విద్యార్థులకు విద్య, ఉపాధి పొందడంలో నైపుణ్యాల పెంపునకు తోడ్పాటు అందించేందుకు ప్రతినెలా రూ.20కి తగ్గకుండా కార్పస్ ఫండ్ జమ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఖిలాషాపూర్ వరకే పరిమితం చేయకుండా రాష్ట్రం, జిల్లా, మండలస్థాయిలో విస్తరించేందుకు నడుం బిగించారు. ఇందులో భాగంగా ఆదివారం ఖిలాషాపూర్ ప్రాథమిక పాఠశాల నుంచి రఘునాథపల్లి ఎంఈఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఎంఈఓ కు మెమోరాండం అందించారు. ఈ మేరకు పూర్వ విద్యార్థి, సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, ఫౌండర్ కేశిపెద్ది నర్సింహరాజు ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా దేశానికి గొప్ప సందేశం వెళ్తుందని పేర్కొన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమంలో కర్ల కృష్ణవేణి, మడుపోజు లక్ష్మీనారాయణ, ఆలేటి యాదవరెడ్డి, సరాబు శ్రీనివాస్, కాయితాల రాజమౌళి, అంగిరేకుల సారయ్య, మీసాల సుధాకర్, ఉడుత రంజిత్ యాదవ్, గుగ్గిళ్ళ రవికుమార్, మస్సి చంద్రమోళి, శాగ దేవరాజు, ద్యాగాల చంద్రశేఖర్, సురిగల భిక్షపతి, గుడి రాంరెడ్డి, గుజ్జుల చంద్రశేఖర్, శాగ ఆంజనేయులు,పెంతల నాగరాజు, బాల్నె వెంకటేశ్వర్లు, కుసుంబ సరస్వతి, అల్లేపు అంజయ్య, హింగే భిక్షపతి, అలిబిల్లి కృష్ణ, ఉమ్మగోని మహేష్, ముప్పిడి శ్రీధర్, పెంతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్లో ప్రవేశానికి అర్హత సాధించిన దైవిక్

*తరిగొప్పుల, మార్చి 30 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన రుక్మాపూర్ సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మండల కేంద్రానికి చెందిన బానోతు దైవిక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రవేశానికి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు బానోతు మంజుల, అనిల్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఊరూరా శ్రీ విశ్వావాసు నామ సంవత్సర ఉగాదివేడుకలు

*బచ్చన్నపేట, మార్చి 30 ప్రభాతవార్త :*



శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణంను బచ్చన్నపేట మండలపరిధిలోని పలుగ్రామాల్లోని ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది అన్ని రంగాలలో అందరికీ శుభాలు కలగాలని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలని, రాజకీయ రంగాల్లో అభ్యున్నతి సాధించాలని గ్రామ మండల ప్రజలు ఆయురారోగ్య భాగ్యాలతో పాడిపంటలతో అందరి భవిష్యత్తు పరిమితి చెందేలా ఉండాలని అర్చకులు కార్తీక్ శర్మ, రమేష్ స్వామి ఆకాంక్షించారు. ఆదివారం పోచన్నపేట గ్రామంలో పంచాంగ శ్రవణం ను గ్రామ పెద్దల సమక్షంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు సాంప్రదాయ సంస్కృతులను ఉట్టిపడేలా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ముందస్తుగా గ్రామ ఆలయాల అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఉగాది పండగ సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఉగాది నుంచి శ్రీ రామనవమి వరకు ఉన్న12 రోజులు ఒక్కొక్కరోజు ఒక్కొక్క విశిష్టతను సంతరించుకుందని శ్రీమన్నారాయణుడికి పవిత్రమైన రోజులు అన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మొట్టమొదటి పండుగ ఉగాది అన్నారు. ఎవరైతే గోవులను బ్రాహ్మణులను పూజిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఉగాది రోజున వేదం వింటే సర్వపాపాలు తొలగి నిత్యనూతన జీవన విధానం ఏడాది పొడుగునా కొనసాగుతోందన్నారు. ఏడాది పొడుగునా పలువురు పేరిట జాతక ఫలాలు ఆయా రాశుల ఆదాయ వ్యయాలను తెలియజేశారు. పలు పార్టీల నాయకులు సద్ది సోమిరెడ్డి, గూడ సిద్దారెడ్డి, జూకంటి కిష్టయ్య, జూకంటి గణేష్, శివరాములు, ఆకిరెడ్డి శ్రీధర్, కొయ్యడి శ్రీనివాస్ , రవీందర్ రెడ్డి, సిద్దార్థగౌడ్,మేకల రంగారెడ్డి, మేకల నర్సింహారెడ్డి, నర్మెట బాలరాజు, కృష్ణా రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించండి

**వరంగల్ నగర మేయర్**
**గుండు సుధారాణి**
**ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్**
**సువర్ణ అవకాశం కేవలం**
**2 రోజులు మాత్రమే**
**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల**
**నిర్వహణ తీరు పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎల్ ఆర్ ఎస్ లో ఏర్పడే సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 30, 31 తేదీల్లో సెలవులు ఉన్నప్పటికీ బల్దియా పరిధిలో ఏర్పాటుచేసిన 10 ఎల్ ఆర్ ఎస్ హెల్ప్ డెస్క్



లు, పనిచేస్తాయని, ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రిబెట్ తో కేవలం 2 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేలవు రోజుల్లో కూడా హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి చేసుకొని ఆన్లైన్ ద్వారా రుసుము చెల్లింపు ఉస్ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని మేయర్ కోరారు. భూమి క్రమబద్ధీకరణ కోసం పలువురు దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వారి సమస్యల నివృత్తికి బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో లో టౌన్ ప్లానింగ్ అధికారుల తో ఏర్పాటు చేసిన కౌంటర్ లను శనివారం మేయర్ ప్రత్యక్షం గా పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఆన్ లైన్ లో మార్కెట్ విలువ ల్లో తేడాలు ఫీజు జనరేషన్ తదితర సమస్యలుంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే సిజీజీ వారిని సంప్రదించి నివృత్తి చేయాలని అన్నారు. అనంతరం. సిటీ ప్లానర్ నిర్వహణ విధానాన్ని మేయర్ కు తెలియజేస్తూ సుమారు 40 మంది సిబ్బంది దరఖాస్తులు స్వీకరణ సమస్యల పరిష్కారం చేస్తున్నారని ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి ఎల్ ఆర్ ఎస్ లో ఏర్పడ్డ అనుమానాలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి లు రజిత ఏర్షాద్ శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ కె ఉపేందర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమము

*మార్చి 29, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



శనివారం ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ వరంగల్ మరియు హనుమకొండ వారి ఆధ్వర్యంలో వరంగలోని కాశిబుగ్గ ప్రాంతంలో ఉన్న మధర్ థేరిస్స చారిటబుల్ హోం నందు మానసిక వికలాంగులకు ఉదయం 11 గంటలకు సుమారు 40 మందికి అన్నదాన కార్యక్రమాన్ని( బి.ఓ.యు.ఐ.) బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డా. కే. ఉపేందర్ జన్మదినం సందర్భంగా నిర్వహించడమైనది. బి.ఓ.యు.ఐ. డైరెక్టర్ శ్రీ జయశాలి నీ.డీ.సుందరావు స్పూర్తి తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. మరియు ఈ కార్యక్రమాన్ని సిబిటి వరంగల్, ఏఐ టిసిసి వరంగల్, ఏఐ టీసీ హనుమకొండ సంయూక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ సదానంద గారు డి ప్రకాశ్ ఎ అనిల్ జి కూమార్ కే ప్రభు పీ జడ్సన్ ఎస్ ప్రేమా ఎం మనోహర్ కే సతీష్ ఎస్ ప్రశాంత్ రాజేంద్ర ప్రశాంత్ పాల్గొన్నారు.

## శ్రీ గంగాదేవి ఆలయంలో ఉగాది పంచాంగ శ్రవణం

*మహాదేవపూర్ మార్చి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ గంగాదేవి ఆలయంలో తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకుడు తిరునగిరి నిషాంత్ భక్తులకు విశ్వావసు నామ సంవత్సర శుభ, ఆ శుభ ఫలితాల పంచాంగంను భక్తులకు వివరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు వారి రాశులను బట్టి ఉగాది పంచాంగ ఫలితాలను వివరించారు. ఉగాది రోజున గ్రామస్థులు ముందుగా గోదావరి స్నానలు ఆచరించి పూజలు చేసారు. మండల కేంద్రంలో ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**అనారోగ్య బాధితునికి రూ. 50,000 ఆర్థిక సాయం**

*మహాదేవపూర్, మార్చి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన తిప్పిర రవీందర్ ఈ నెల 28న హైదరాబాద్ లోని మినిస్టర్ కోటర్స్ కు తన యొక్క అనారోగ్య సమస్య గురించి సహాయం కోసం హాస్పిటల్ ట్రీట్మెంట్ కు సహాయర్థం వెళ్లగా అనుకోకుండా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కలవడంతో తనకు ఉన్న ఆరోగ్య సమస్య చెప్పగా వెంటనే స్పందించి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 50000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. జగ్గారెడ్డి కి నేను ఎంతో రుణపడి ఉంటానని ఈ ఉగాది పర్వదినానా అతని కుటుంబానికి అంత శుభం జరగాలని కోరుకుంటున్నాను అని రవీందర్ తెలిపారు.

## షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి

*మహాదేవపూర్, మార్చి 30, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా లో విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పచ్చడి పంపిణీ చేయడం జరిగింది. షడ్రుచులలో కూడిన ఉగాది పచ్చడి అమృత పానియం లాంటిదని ఆరోగ్క మేలు చేస్తుందనే నమ్మకంతో ఉగాది పచ్చడి సేవిస్తామని సంఘ అధ్యక్షుడు ఠాకూర్ విక్రమ్ సింగ్ మరియు మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. జీవితంలోని కష్ట సుఖాలను సమపాళ్లలో స్వీకరించాలన్నదే ఉగాది పండుగ లో దాగివున్న పరమార్థం అన్నారు. మన సంస్కృతి సంప్రదాయం పండుగల యొక్క ప్రాముఖ్యత భవిష్యత్తు తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో విశ్రాంత ఉద్యోగులు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు ఆరెందల అంకన్న, శంకర్ సింగ్, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మక్క జాతరలో జనాల సందడి

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*



మండలంలోని మూడు ప్రాంతాల్లో ఆదివారం జరిగిన లక్ష్మక్క జాతరలో జనాలు సందడి చేసారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని అప్పరాజుపల్లి, గుండెంగ శివారఉలోని గుడితండా, పడమటి తండాలో ప్రతి ఉగాది పర్వదినం సందర్భంగా పండుగ తెల్లవారి వచ్చే ఆదివారం లక్ష్మక్కజాతర నిర్వహిస్తారు. అయితే ఈ సారి ఉగాది ఆదివారం రోజే రావడంతో అదేరోజు జాతర నిర్వహించారు. గిరిజనులకు ఆరాధ్య దైవంగా ఉన్న లక్ష్మక్క తల్లిని ప్రతియేటా కొలుచుకునేందుకు ఈ మూడు ప్రాంతాల్లో జరిగే జాతరకు పెద్దెత్తున తరలి వస్తుంటారు. ఈ సంవత్సరం కూడా భక్తులు తరలివచ్చి సందడి చేసారు.

## ఉగాది రోజున హిందూ ముస్లింలు సాంప్రదాయ పద్ధతిలో జరుపుకొనే మహా..పక్రిసవలి జాతర

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

ఎల్కాతుర్తి మండలములో ధామేర గ్రామములో ఉగాది రోజున వివిధ జిల్లాలనుండ్డి కాకుండా దేశాలనుండి ధామేరకు చేరుకొని వచ్చి కొబ్బరికాలు జెండా పట్టుకుని ఎల్నాటి మెట్లు లేకుండా జెండాలు కట్టుకొని భక్తులు మొక్కులు తీర్చుకుంటార నీ మత పెద్ద ఎండి అంకుస్ అన్నారు వారు తెలిపిన వివరాల ప్రకారం ఉగాది రోజున వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి దామేరకు చేరుకొని భక్తులు వారి యొక్క కోరికలు తీర్చిన అనంతరం జండాలు పట్టుకొని గుట్ట మీద ఉన్న దేవునికి మొక్కులు అప్ప చెప్తారని ఈ సందర్భంగా మహమ్మద్ అంకుస్ ఈ సందర్భంగా మీడియా కు వివరించారు ఉగాది రోజున సాంప్రదాయ పద్ధతిలో గుట్టమీదికి ఎక్కడానికి తాళ్ల సహాయంతో ఉదయము నుండి రాత్రి 12 గంటల దాకా బ్యాండ్ సప్పులతో భక్తులు హోరాహోరీగా జనస మూహంతో వెళ్లి వారి యొక్క కోరికలు తీర్చుకొని జెండాలు కొబ్బరికాయలు కొట్టుకొని సుఖ సంతోషాలతో జీవించాలని పక్రిషవలి గుట్ట ఎక్కి భక్తులు తమ తమ కోర్కెలు తిరుచుకుంట్టరని అన్నారు ఉగాది రోజున గుట్టకి న్దద పెద్ద పెద్ద మిఠాయి దుకాణాలు అట బొమ్మలు పిల్లలు పెద్దలలో పండుగ వాతావరణంలో హిందూ ముస్లిములు ప్రతి ఏడు సాంప్రదాయ పద్ధతిలో జరుకోవాడం ఆనవాయితీగా వస్తూంది అని పిల్లలకు పెద్దలకు గుట్టెక్కడం దిగడం అల్ల మహిమతో ఎలాంటి ప్రమాదాలు జరగవు అని మత పెద్దలు అంటారు... స్థానిక ఎస్సై మధ్య బందోబస్తు ఏర్పాటు. హిందూ ముస్లింలకు ఎలాంటి అసంఘటన కార్యక్రమాలు జరగకుండా ముందు జాగ్రత్తగా స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ కుమార్ ఆధ్వర్యంలో న్బదో బస్తూ నిర్వహించారు..



## ఘనంగా ఉగాది వేడుకలు-పంచాగ శ్రవణం



*నేలకొండపల్లి, మార్చి 30 (ప్రభాతవార్త):* శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని వివిధ





దేవాలయాలలోను, మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయంలోను ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కార్యదర్శి కొత్త వేణుబాబు ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు గ్రామ పురోహితులు పంతంగి పవన్‌కుమార్‌శర్మ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, కార్యదర్శి యర్రా నాగేశ్వరరావు, కోశాధికారి మాటూరి సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, అప్పన ధనుంజయరావు, మండవ మురళీకృష్ణ, వంగవీటి నాగేశ్వరరావు, కందిమళ్ళ హరిబాబు, దేవరశెట్టి లక్ష్మణరావు, మేళ్ళచెరువు సర్వేశ్వరరావు, బోనగిరి రామశేషయ్య, రాయపూడి శ్రీనివాసరావు, గెల్లా వెంకటేశ్వరరావు, దోసపాటి అమృతరామయ్య, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, గెల్లా రామ్మోహన్‌రావు, కొప్పు కృష్ణమూర్తి, గెల్లా జనార్దన్‌రావు, అయ్యప్ప శ్రీను, కనమర్లపూడి శ్రీధర్, షరాబు పవన్‌కుమార్, కొత్త క్రాంతి కిరణ్, అప్పన కార్తీక్, మాజీ ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, మేళ్ళచెరువు అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందచేసారు. అలాగే, భక్తరామదాసు ధ్యాన మందిరం నందు అర్చకులు సౌమిత్రి రమేష్ పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, వాసం లక్ష్మయ్య, మన్నె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఆదేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు పంచాంగ శ్రవణం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, పాలకమండలి సభ్యులు అనంతు సత్యనారాయణ, రాంబాబు, సీతారాములు, దేవదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, స్థానిక మండల బిఆర్ఎస్ పార్టీ కార్యలయం నందు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో వేదపండితులు పంచాంగ శ్రవణం చేసి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, కమదన ప్రవీణ్, అనగాని నర్సింహారావు, బట్టపోతుల ప్రకాశం, సిరికొండ రమేష్, పగిడకత్తుల రాంబాబు, కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, దాసరి ఉదయ్, లింగం యలమంద, కాసాని వెంకటేష్, ఖమ్మం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరంలో ఉగాది సంబరాలు

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా ఓ చిన్నారి తన తాతయ్య చిత్రపటానికి పూజలు నిర్వహించింది. తన తాతయ్య యన్నం సత్యనారాయణరెడ్డి మృతిచెందగా ఆయన చిత్రపటానికి మనుమరాలు యన్నం సత్య ఉద్విత, యన్నం సీతమ్మ ఉగాది పండుగ నాడు పూజలు నిర్వహించి చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :* మండలంలోని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ఆర్థిక చేయూత అందించారు. ఇటీవల గుంజా ఆనంద్ మహేష్ అనే యువకుడు గ్యాస్ట్రో సమస్యతో అకస్మాత్తుగా మరణించారు. నిరుపేద కుటుంబం కావడం, కుటుంబానికి ఆధారమైన ఆ యువకుడు చనిపోవడంతో ఆ కుటుంబం దశదినకర్మ చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెండ్ర అంజయ్య ఆ యువకుడు ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ కాసాని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగాని వీరబాబు, కత్తి శ్యామ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్తులు వల్లెపు సంగయ్య, వల్లెపు గోపయ్య, రాజు, వెంకట్రావు, గోపి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో పూజలు - పంచాంగం చెప్పిన అర్చకులు..



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :* తెలుగు సంవత్సరాది పర్వదినం సందర్భంగా కూసుమంచి మండలంలో ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఆరగించారు. కూసుమంచి రామాలయంలో ఆలయ అర్చకులు శేషగిరి శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ ఏడాది వర్షాలకు ఇబ్బంది లేదని పంటలు సంవృద్ధిగా పండుతాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం..ఉగాది పండుగ పురస్కరించుకుని మండలంలోని ఆయా ప్రధాన ఆలయాల్లో పూజారులు తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా పంచాంగం భవిష్యవాణి చెప్పారు. కూసుమంచి గ్రామంలోని రామాలయంలో శేషగిరి శర్మ, జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చిలకమర్రి సీతారామానుజచార్యులు, జనార్ధన్ చార్యులు, జీళ్ళచెరువు రామాలయంలో ముడుంబ శ్రీమన్నారాయణ, సాయి, చిలకమర్రి స్వామినాథ్, కిష్టాపురంలో రంగబాలాజీ, నాయకన్ గూడెం లో శ్రీధర్ భట్టార్, పెరికసింగారంలో అన్ని దేవాలయాల్లో దేవాలయ ప్రధాన అర్చకులు పంచాంగం శ్రవణం చదివి వినిపించారు.



## రంగం బంజర్‌లో చలి వేంద్రం ప్రారంభం

*తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రంగం బంజర గ్రామ పంచాయితీ పరిధిలో ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం చలి వేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సగుర్తి రామారావు, దేవరపల్లి శ్రీనివాసరావు, పాగలపాటి నరసింహారావు, గ్రామ సెక్రటరీ తోట పానకాలు, దేవరపల్లి రాజేష్, బొగ్గుల అంజిరెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, ధర్మసోత్ దశరథ్ నాయక్, కిరణ్, గట్టి అప్పారావు, రవీందర్‌రెడ్డి, కోట పానకాలు, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాగరాజు, పిచ్చయ్య, గణేష్, రంగా, యూత్ పాల్గొన్నారు.

## సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆజాద్ ప్రభంజనం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :* సైనిక్ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచిలోని అజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. . సైనిక్ పాఠశాల, బ్యాక్ లాగ్ గురుకుల ఫలితాలలో రాష్ట్రస్థాయి లో 3వ ర్యాంకును ఆజాద్ కోచింగ్ సెంటర్, విజ్ఞాన్ విజన్ పాఠశాల సాధించింది. ఐతగాని కుషాల్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకును సాధించగా, పాఠశాల కరస్పాండెంట్, ఇంచార్జ్, ఉపాధ్యాయులు అభినందించారు. 10మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చాయి. పాఠశాల కరెస్పాండంట్ ఎండీ.కలీం, ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్, ఇంచార్జ్ జానీ పాఠశాల అవరణంలో సంబరాలు చేశారు. నవోదయ విద్యాలయాల 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో విజ్ఞాన విజన్ పాఠశాల విద్యార్థులు 14 మంది సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషిగా చైర్మన్ జానిమియా మహమ్మద్ కొనియాడారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా ప్రిన్సిపాల్ తెలియజేసారు. కార్యక్రమంలో డైరెక్టర్, అబ్దుల్ ఆజాద్, సబిహా అంజుమ్, ఇంచార్జ్ ఉదయ్, సమత, ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మాధవి, అపర్ణ, శోభ, వెంకన్న, నిహార్, పాల్గొన్నారు.

## ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభం



*కూసుమంచి, మార్చి 30 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో ఆదివారం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లబోలు చంద్రారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లబోలు చంద్రారెడ్డి, సొసైటీ సీఈ వీరారెడ్డి, సొసైటీ డైరెక్టర్, గ్రామస్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త :* రంజాన్ పండుగ సందర్భంగా ఆదివారం ఖమ్మం జిల్లా గ్రానైట్ అండ్ మార్బ్ అసోసియేషన్ సెక్రటరీ



రంజాన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపవిత్ర మాసం ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ కు ముస్లిం సోదరులకు కఠినమైన ఉపవాస దీక్షను చేపట్టి ఆ అల్లాను మనస్ఫూర్తిగా స్మరిస్తారన్నారు.నెల రోజులు ఉపవాస ప్రార్థనలు చేస్తూ దేశం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తూ ఉపవాస దీక్ష చేసిన ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పంచాంగ శ్రవణ మహోత్సవం

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త



ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా దేవాలయాల ప్రాంగణంలో పంచాంగ శ్రవణ పటన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. విశ్వవసునామ సంవత్సర పంచాంగ శ్రవణంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని తమ ఆదాయ వ్యయాలను, రాజ్యపూజ్యం, అవమానానికి సంబంధించి పురోహితుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ఏడు వ్యవసాయం, వృత్తి వ్యాపారాలు రాశుల విధంగా ఏవిధంగా ఉన్నాయో అడిగి తెలుసుకొని ఒకరికొకరు స్నేహపూర్వక వాతావరణంలో అలాయ్‌బలాయ్ కార్యక్రమాన్ని చేపట్టి ఉగాధి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మొత్తంగా మండలంలోని ఉగాధి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

## శివకేశవ ఆలయాల్లో పోటెత్తిన భక్తజనం

### -అంబరాన్ని అంటిన ఉగాధి పండుగ సంబరాలు

నల్లబెల్లి, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాధి పర్వదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరుగగా మండలంలోని ఆయా శివాలయాలు కేశవాలయాల్లో వేకువ జామునుండే దర్శనానికి భక్తులు పోటెత్తడంతో దేవాలయాలు మహారంజకంగా మారాయి. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో వేకువజామునుండే సుప్రభాతత సేవ తోరణ బంధం, దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి అనంతరం ప్రసాదవితరణతో పాటు ఉగాధి పచ్చడిని భక్తులకు అందజేశారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేయడంతో పాటు భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేసి భక్తుల చేతనే ఉగాధి పచ్చడిని ఏర్పాటు చేయించారు. తోరణబందము, ఆంజనేయస్వామి పతాకావిష్కరణ కార్యక్రమం చేపట్టి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారులు కొండా కృష్ణస్వామి, పెందోట మురళిమోహనచారి, తదితర గ్రామాల పురోహితులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఆకులతండవాసి బోయిని రాకేష్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వెళ్లి బోయిని రాకేష్ ప్రార్థివ దేహాన్ని చూసి శోకతప్త హృదయాలతో డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. అనంతరం రాకేష్ ప్రార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు తునుగుల అంబేడ్కర్, బిజెపి వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్‌రెడ్డి, దుంకదువ్వ రంజిత్, సోషల్‌మీడియా ఇంచార్జి కేసరి సాంబరాజు, యువ మోర్చ జిల్లా నాయకులు కొంకిస విగ్నేష్‌గౌడ్, జులూరు మనీష్‌గౌడ్, రూరల్ మండల నాయకులు తాళ్లపెల్లి రాము, బట్టు మదన్, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త



శ్రీకొమ్మాల లక్ష్మీనరసింహస్వామి వారిని ఉగాధి పండుగ సందర్భంగా ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సతీమణి దొంతి శాలినిరెడ్డి కుమార్తె దొంతి అనన్యరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డికి ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. మొక్కులను చెల్లించుకున్న అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు ఉగాధి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఃఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు.

## ఉత్తమ అవార్డు స్వీకరించిన గాదెపాక రాములుస్వామి

దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త



మండలంలోని ముద్దునూరు గ్రామ అంజనేయస్వామి దేవాలయంలో గాదెపాక రాములు స్వామి గత 30 సంవత్సరాల నుండి అంజనేయస్వామి సేవ చేస్తూ నిత్యం అన్నదానం శ్రీరామఅయోధ్యరామ మందిర నిర్మాణం కోసం మౌనదీక్షలు, నిరాహార దీక్షలు, ప్రత్యేక యాగాలు, గ్రామ గ్రామాన అంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తూ నిత్యం శ్రీరాముని సేవలో పరితపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీరాముని రాజ్యం కోసం ప్రచారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర హనుమాన్ ప్రచారుడు గాదెపాక రాములు స్వామిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ పూజారి అవార్డు స్వీకరించిన దళిత పూజారి గాదెపాక రాములు స్వామిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డు ప్రధానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టివిక్రమార్క, దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉదన్నారు.

## కంఠమహేశ్వరునికి గౌడ కులస్తులు

దుగ్గొండి, మార్చి 30, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గౌడ కులస్తులు కంఠమహేశ్వరునికి ఘనంగా ఆదివారం పూజలు చేశారు. ఉగాధి పండుగ సందర్భంగా కంఠ మహేశ్వరునికి శ్రద్దులను ఆరగించి దేవున్ని వేడుకున్నారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని కంఠమహేశ్వరునికి మొక్కులు అప్పచెప్పారు. గౌడ సంఘం అధ్యక్షులు గైని మురళి, కమిటి సభ్యులు బూరుగు అశోక్, ఆరెల్లి నాగరాజు, ఏరుకొండ కొమురయ్య, కక్కెర్ల సుమన్, కోలె నాగరాజు, బైరాని రాజేష్, బైగాని రఘురామ్‌ప్రసాద్, వీరబోయిన మహేందర్, గైని కుమారస్వామి, కక్కెర్ల ప్రమోద్, కోల తిరుపతి, పాలకుర్తి రాజు, పొగాకు పోశాలు, పొగాకు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## వైభవంగా ఉగాధి పర్వదిన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త



ఉగాధి పర్వదిన వేడుకలు మండల ప్రజలు ఆదివారం జరుపుకున్నారు. తొలి సంవత్సరాదికి గుర్తుగా ప్రజలు ఉగాధి రోజున ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇళ్లల్లో షడ్రుచులతో చేసిన ఉగాధి పచ్చడిని సేవించారు. ముఖ్యంగా రైతులు సాంప్రదాయ బద్దంగా తాము నిత్యం ఉపయోగించే వ్యవసాయ పనిముట్లతో పాటు పశువులను శుభ్రం చేసి పూజించారు. అలాగే చెన్నారావుపేట శివాలయంలో ఆలయ పూజారి శివశాస్త్రి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించగా ప్రజలు తరలివచ్చి పంచాంగాన్ని ఆలకించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త



విద్యుత్ షాక్ తగిలి ఓ వ్యక్తి మృత్యువాత జరిగిన సంఘటన మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనిలో ఆదివారం నెలకొంది. ఉగాధి పర్వదినాన్ని పురస్కరించుకొని పనులు పూర్తికాగానే కాలనికి చెందిన అరకాల సాంబయ్య(35) అనే వ్యక్తి స్నానం పూర్తి చేసి ఇంట్లోకి వచ్చాడన్నారు. ఆరు బయట తీగపై బట్టలు ఆరేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. కుటుంబ సభ్యులు పిల్లా పాపలతో ఉగాధి వేడుకలు జరుపుకునే క్రమంలో ఇలా ఇంటి పెద్ద అకాల మరణంతో కుటుంబంలో, కాలనిలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటగా పలువురు కంటతడిపెట్టారు. మృతుని భార్య భవాని, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా పేద కుటుంబానికి చెందిన సాంబయ్య అకాల మరణంతో వీదిన పడిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాలనివాసులు కోరుతున్నారు.

## ధ్వజస్థంబం ఏర్పాటుకు ముందుకు వచ్చిన యువకులు

చెన్నారావుపేట, మార్చి 30, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో ధ్వజస్థంబం ఏర్పాటుకు గ్రామ యువకులు ముందుకు వచ్చారు. గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి జాతర హోలి పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా జరుగుతుంది. కాగా ఆలయం వద్ద ధ్వజస్థంబం ఏర్పాటుకు గ్రామ యువకులు ముందుకు వచ్చారు. గ్రామంలోని బాల్యమిత్రులు ఆదివారం ఆలయానికి చేరుకున్నారు. సుమారు రూ.2లక్షల వ్యయంతో ధ్వజస్థంబాన్ని ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఆలయ పూజారి శివకృష్ణమాచార్యులుకు హామి ఇచ్చారు. ఇందుకు ఆలయ కమిటి సభ్యులు సంతోషం వ్యక్తం చేసి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు మంద నాగరాజు, దౌతపురం రఘు, సున్నం రవికుమార్, ఈర నవీన్, కుండె అఖిల్, బాదావత్ నాగరాజు తదితరులు ఉన్నారు.



# ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తా

## సన్న బియ్యంతో పాటు ఇందిరమ్మ అభయ హస్తం

## గ్రామస్తులతో డిప్యూటీ సీఎం ఆత్మీయ పలకరింపులు



మధిర(ఎర్రుపాలెం) మార్చి 30 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని



ఎరుపాలెం మండలం మాచవరం, గుంటుపల్లి గోపవరం, ఎర్రుపాలెం గ్రామాలలో ఆయన ఉగాది వేడుకలను గ్రామస్తులతో కలిసి పంచుకున్నారు. కాచవరం గ్రామానికి చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేషు నరసమ్మ ను ఆమె ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రజలతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో పడ్డాయా,..మీ అందరికీ జీరో బిల్లులు వస్తున్నాయా..వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు పడుతున్నాయా అంటూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీల లో భాగంగా గృహజ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుతున్న గృహ వినియోగదారులకు జీరో బిల్ వస్తున్నదన్నారు. వీరికి సంబంధించిన డబ్బులను ప్రతినెల ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నదన్నారు. ఈ పథకం ద్వారా 90!! వరకు గృహాలు లబ్ధి పొందుతున్నామని గ్రామస్తులు డిప్యూటీ సీఎంకు తెలిపారు., గత ప్రభుత్వంలో కంటే మన ప్రభుత్వం విద్యుత్తు సరఫరా చాలా నాణ్యతగా ఇస్తున్నదని రైతులు పేర్కొన్నారు. మహాలక్ష్మి ్మ పథకం కింద వంటగ్యాసు సిలిండర్ ప్రభుత్వం 500 రూపాయలకే ఇస్తుందని, సబ్సిడీ డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో పడుతున్నయా అని మహిళలను ఆరా తీశారు. గ్రామంలో 90 మంది కుటుంబాలకు వంట గ్యాస్ సబ్సిడీ డబ్బులు వచ్చాయని మహిళలు ఆయనకు తెలిపారు. పొదుపు సంఘం లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ డైరీ పథకంలో సబ్సిడీపై గేదెలను ఇస్తామని భట్టి విక్రమార్క మహిళలకు తెలిపారు. కాచవరం గ్రామంలో రేషన్ షాపు లేనందున లక్ష్మాపురం గ్రామానికి వెళ్లి తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని గ్రామంలోనే రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కొంతమంది మహిళలు తమకు ఇల్లు లేవని ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి అయ్యిందని గ్రామంలో ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనటువంటి వారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను పంపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం



జరుగుతుందని భ ట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సన్నబియాన్ని పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రానున్న రోజుల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులను ఇందిరమ్మ అభయహస్తం కింద పంపిణీ చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉగాది పర్వదినం నాడు నియోజకవర్గ ప్రజల తో కలవడం ఆత్మీయంగా కలవడం ఆనందంగా ఉన్నదని డిప్యూటీ సీఎం ప్రజలతో నాయకులతో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, వేజెండ్ల సాయి, భాషతోపాటు ఆయా గ్రామాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# భట్టిని చూసి చెమర్చిన వృద్ధురాలి కళ్ళు

## ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించిన డిప్యూటీ సీఎం

ఎర్రుపాలెం మార్చి 30 ప్రభాతవార్త

ఉగాది పర్వదినం నాడు ఎర్రుపాలెం మండలం కాచవరం గ్రామానికి వచ్చి తన ఇంటికి వచ్చిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను చూసి వృద్ధురాలైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కేసు నరసమ్మ భావోద్వేగానికి గురి అయింది. భట్టి విక్రమార్క అంటే ఎనలేని అభిమానం కలిగిన ఆమె భావోద్వేగంతో మాట్లాడుతూఎన్నో రోజులుగా నిన్ను చూడాలని ఆశతో ఉన్నాను... ఎండలు మండుతుండడంతో ప్రాణం బాగుండడం లేదు.. నిన్ను చూస్తానో.. చూడనో అనుకున్నా. నెల రోజుల నుంచి నిన్ను చూడాలని ప్రాణం కొట్టుకుంటున్నది. అంటూ తన అభిమానాన్ని చాటుకుంది. సార్ వస్తే నా ఇంటికి తీసుకు రమ్మని మన నాయకులకు చెప్పాను. పండుగ రోజున నన్ను చూడడానికి నా ఇంటికి వచ్చి పలకరించినవ్. నాకు చాలా ఆనందంగా ఉంది అంటూ ఆమె ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను ఆలింగనం చేసుకుని ఆనంద భాష్పాలు



రాల్సింది. తనను ఆలింగనం చేసుకున్న ఆమెను. ..నరసమ్మ గారు ఎలా ఉన్నారు? బాగున్నావా? ఆరోగ్యం ఎట్లా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి గురించి డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలతో కలిసి ఆయన మాట్లాడారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అపార్ట్మెంట్లో భారీ అగ్నిప్రమాదం

క్రైమ్ ఖమ్మం మార్చి 30 ప్రభాతవార్త :

ఉగాది పండుగ విషాదాన్ని మిగిల్చింది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగింది, ఖమ్మం నగరంలోని బురాన్ పురం రవీంద్రనాథ్ ఠాగూర్ పిన్ని టవర్స్ అపార్ట్మెంట్లో ఆదివారం మంటలు చెల రేగాయి, ఈ ప్లాట్లో మూడో అంతస్తులో నివసిస్తున్న ప్లాట్ యజమాని కోవూరు సత్తిరెడ్డి ఈ మేరకు ప్రమాదం చోటు చేసుకున్న వివరాలను పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నే ప్రమాదం జరగడంతో భారీ ఎత్తున నష్టపోయినట్లు పేర్కొన్నాడు, ఉగాది పండగ కావడంతో పూజ గదిలో దీపం పెట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు, అపార్ట్మెంట్లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సమీపంలో ఉన్న మరో ప్లాట్ యజమానులు వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు, అక్కడ చేరుకున్న ఆ శాఖ అధికారులు సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు, ఈ ప్లాట్ కొత్తది కావడంతో ప్లాట్ యజమాని ఎవరు కూడా అందులో ఉండడం లేదు, ప్లాట్ లోని అగ్నిప్రమాదంలో ఫర్నిచర్ కబోర్డ్ లు సీలింగ్ ఫ్యాన్లు గోడలు మొత్తం మంటల్లో పూర్తిగా ధ్వంసం అయ్యాయి, ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేరకు నష్టం వాటిలిందని తెలిపారు, ఫైర్ సిబ్బంది రెస్క్యూటీ బృందం సమయ



స్ఫూర్తితో వ్యవహరించారు, మంటలు వ్యాపించిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకోవడంతో అపార్ట్మెంట్లోని ప్లాట్లోని సామాగ్రి లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు, ప్రాణ నష్టం జరగనప్పటికీ ఆ ప్రాంతంలో నివసిస్తున్న వాసులు ఊపిరి పీల్చుకున్నారు, రెస్క్యూ ఆపరేషన్ పోలీస్ శాఖ అగ్నినాపక శాఖ బృందం సంయుక్తంగా మంటలను అదుపు చేయడంలో కీలకంగా వ్యవహరించారు, బాధితుడు సత్తిరెడ్డి ఆదివారం రాత్రి ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు

# గ్రూప్ I ఫలితాల్లో సత్తా చాటిన రాహుల్

## ఆరు సంవత్సరాల శ్రమ ఫలించింది

## ఆ కుటుంబంలో ఉగాది సంబరాలు





తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త

ఆరు సంవత్సరాల కఠోర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం వెరశి ఆదివారం ఆ కుటుంబంలో ఉగాది పండుగ సందడి నెలకొంది. ఆదివారం పిజి, పిఎస్ఈ గ్రూప్ 1 ఫలితాలు ప్రభుత్వం వెల్లడించగా 467.5 మార్కులు సాధించగా మల్టీ జోన్‌లో 115వ ర్యాంక్, రాష్ట్ర వ్యాప్తంగా 232వ ర్యాంక్ సాధించడంతో ఆర్డిఓ లేదా డిఎస్పి ఉద్యోగం పొందే అవకాశం స్పష్టంగా ఉంది.

తల్లాడకు చెందిన చింతా రాహుల్ 1 నుండి 4 వరకు యూనివర్శల్ విద్యాలయం, 5 నుండి 10వ తరగతి వరకు కేంద్రీయ విశ్వ విద్యాలయంలో, ఇంటర్ హైదరాబాద్, బీటెక్ మల్లారెడ్డి కళాశాలలో పూర్తి చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రాగా తల్లిదండ్రులు చింతా రాజు, చంద్రకళలు తమ కుమారుడి తెలివితేటలు గమనించి ఢిల్లీలోని వాజీరామ్ రవి వద్ద శిక్షణ నిమిత్తం చేర్పించారు. తండ్రి రాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఏన్కూరు మండలంలో పీఆర్‌టియూ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఎప్పటికప్పుడు కుమారుడికి సలహాలు ఇస్తూ కుమారుడిని ఉన్నత స్థానంలో చూడటం కోసం చేసిన శ్రమ ఫలించడంతో ఆ కుటుంబంలో ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొదటి నుండి రాహుల్ చదువులో ముందుండే వారు. రాహుల్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాకముందు ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేశారు.

### తన కోరిక నెరవేరింది :: తండ్రి రాజు బావోద్వేగం

తన కుమారుడిని ఉన్నత ఉద్యోగంలో చూడాలనే కోరిక ఉగాది నాడు నెరవేరిందని రాహుల్ తండ్రి రాజు ప్రభాతవార్తతో అన్నారు. తన తండ్రి పోస్ట్‌మాస్టర్‌గా పనిచేసి పదవీ విరమణ సమయంలో తాను ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగా నేను ఐదు నెలల్లో పదవీ విరమణ చేయనుండగా నా కుమారుడికి ఉన్నత ఉద్యోగం రానుందని తన తల్లిదండ్రులు జీవించి ఉన్నట్లయితే ఎంతో సంతోషించే వారని రాజు భావోద్వేగానికి లోనయ్యారు. రాహుల్ ఫోన్‌కు ఎంపికైన విషయం తెలియడంతో పలువురు రాజు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలో మరో ఇద్దరికి కూడా గ్రూప్ 1 పోస్ట్ దక్కే అవకాశం ఉంది.

# జక్కంపూడి కుటుంబంతో గడిపిన తుమ్మల



తల్లాడ, మార్చి 30, ప్రభాతవార్త

జక్కంపూడి కుటుంబానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి పూర్తి అండదండలు అందిస్తామని ప్రకటన చేయడంతో పాటు వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులతో గడపటాన్ని చూస్తే జక్కంపూడిపై తుమ్మలకు ఎంత అభిమానం ఉందో అర్ధమౌతోంది.

జక్కంపూడి విగ్రహావిష్కరణకు అనుకున్న సమయానికి ముందే బిల్లుపాడు చేరుకోవడంతో పాటు ఇద్దరికున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేయడంతో పాటు తన చివరి కోరిక అయిన పెద్ద కుమారుడు కిషోర్‌కు పూర్తి దండలు అందిస్తానని తండ్రికి మాట ఇచ్చిన విషయం విగ్రహావిష్కరణలో వెల్లడించడంతో పాటు ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులు లేని లోటును తుమ్మల కుటుంబ సభ్యులతో గడిపి ఈ ఆరు నెలలో కాలంలో ఉన్న యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జక్కంపూడి కుమారులతో పాటు జక్కంపూడి చెల్లెళ్ళు, తమ్ముడితో కూడా తుమ్మల ఆప్యాయంగా మాట్లాడుతూ వారితో కలిసి భోజనం చేశారు. జక్కంపూడి లేని లోటును తీర్చలేనని తన వంతు సహకారం మాత్రం కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# స్వచ్ఛభారత్ నిధులు సద్వినియోగం చేయాలి!

**సిపిఐ మరిపెడ మండల**

**కార్యదర్శి మారగాని. బాలకృష్ణ**



మహబూబాబాద్ బ్యూరో,మార్చి 30, ప్రభాతవార్త: స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లకు మంజూరైన నిధులను సరైన రీతిలో సద్వినియోగం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని. బాలకృష్ణ అధికారులను కోరారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎం ఎల్ ఎస్ గోదాం వద్ద సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! మరిపెడ మండఅధికారుల నిరక్ష ్యంతో స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిధులు వెనక్కి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్ కింద 2024 2025 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ ప్రాంతంలో మరుగుదొడ్లు లేని నిరుపేదలకు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ఒక్కొక్క లబ్ధి దారునికి12 వేల రూపాయల చొప్పున గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరయ్యాయి అన్నారు. మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలకు భారీ మొత్తంలో నిధులు మంజూరు అయినప్పటికీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ల గ్రామాలలో ప్రజలకి అవగాహన కల్పించకపోవడంతో ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయారని అన్నారు. దీంతో పంచాయతీరాజ్ స్టేట్ ఎకౌంట్ ఆఫీస్ కి ఆ నిధులను తిరిగి జమ చేయాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. మరిపెడ మండలంలో నీరుకుర్తి గ్రామంలో 2,16,000 రూపాయలు, ఆనే పురం గ్రామంలోని 8 లక్షల రూపాయలు, గుండె పుడి గ్రామంలోని 8 లక్షల రూపాయలు, తానంచర్ల గ్రామంలోని 10 లక్షల రూపాయలు, మరిపెడ మండలంలోని 44 గ్రామ పంచాయతీలలో సుమారు ఒక కోటి రూపాయలు నిధులు తిరిగి ప్రభుత్వ ఖజానాకు పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్దుల్. రషీద్, మల్లెపాక. యాకన్న ,నారాయణ, అంజి ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ మందిరంలో జరిగిన పూజా కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

**అనంతరం ఉత్సవమూర్తుల ఊరేగింపులో**

**స్వామివారి రథాన్ని లాగిన ఎమ్మెల్యే దంపతులు**



మహబూబాబాద్ బ్యూరో,మార్చి 30, ప్రభాతవార్త: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ దంపతులు శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తుల విగ్రహాల ఊరేగింపులో స్వామివారి రథాన్ని లాగి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఈ విశ్వావసునామ సంవత్సరంలో మానుకోట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో, పాడిపంటలు, విద్యా వ్యాపారాభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, రామాలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆనందోత్సవాలతో ఉగాది పండుగ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:




మణుగూరు మండలంలోని ప్రజలు ఆదివారం ఆనందోత్సవాలతో విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండగ జరుపుకున్నారు. మణుగూరు పట్టణంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఉగాది పచ్చడి అందజేశారు. ప్రతి గ్రామంలోని ప్రధాన ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆయా ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన సంవత్సరంలో తమ జాతక రాశి ఫలాలు ఎలా ఉన్నాయో ఆలయాల్లోని అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలంగాణ భవన్‌లో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, సంఘాల నాయకులు, అసోషియేషన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి కార్యదర్శి అబ్దుల్ రవూఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరేవద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈకార్యక్రమంలో షాకీరా, ఆరిఫ్ పాషా, ఆసిఫ్ పాషా, ఆఫ్రిన్, గౌసియా, అస్సరున్నీసా బేగం, తస్లీమా, సింగరేణి సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా అమ్మాయికి గ్రూప్ వన్‌లో 129వ ర్యాంక్

**తొలి ప్రయత్నంలోనే విజయం సాధించిన సాహితి**

**ఐఏఎస్ నా లక్ష్యం: లక్ష్మీ సాహితి**

వైరారూరల్, మార్చి30,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో వైరాకి చెందిన సంగెపు లక్ష్మీసాహితి రాష్ట్రంలో 129వ ర్యాంకు, మల్టీ జోన్ 1లో 69వ ర్యాంకు సాధించింది. వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగెపు వెంకటేశ్వర్లు, కవిత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. రెండో సంతానమైన లక్ష్మీ సాహితి ఐఏఎస్ లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా హైదరాబాద్‌లో ఉంటూ ఇంటి వద్దనే పట్టుదలతో రోజుకు 12 గంటలు చదువుపై దృష్టి సారించి గ్రూప్ వన్‌లో ర్యాంకు సాధించింది. సంగెపు వెంకటేశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్‌గా ఉంటూ వైరాలో నివాసం ఉంటున్నాడు. సంగెపు సాహిత్య ఒకటి నుండి 7వ తరగతి వరకు వైరా మధు విద్యాలయం, 8 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం రెజోనెన్స్, ఇంటర్మీడియట్ శ్రీచైతన్య, డిగ్రీ హైదరాబాద్ నారాయణ ఇంటిగ్రేటెడ్ కళాశాల, పిజి ఎంఏ ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధం ప్రొఫెసర్ రాంరెడినడ యూనివర్సిటీలో పూర్తి చేసింది. ఆంధ్రా ఏపిపిఎస్ మెయిన్స్ పరీక్షలకు సెలెక్ట్ అయిన లక్ష్మీసాహితి ఇంటర్వ్యూలో సక్సెస్ కాలేకపోయింది. అయినా పట్టుదలతో హైదరాబాద్‌లోనే ఉంటూ ఎలాంటి కోచింగ్ సెంటర్‌కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమి వారు పెట్టిన టెస్ట్ సిరీస్‌లను వ్రాసి పట్టుదలతో ముందుకు సాగింది. హరీష్ అనే ఉపాధ్యాయుడు ఇచ్చిన గైడెన్స్ తనని పట్టుదలగా ముందుకు సాగించాయని భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని తెలిపింది. సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడవద్దని, ఆడపిల్లలు అన్నింటిలో రాణిస్తారని, ముఖ్యంగా ఉమెన్స్ సేఫ్టీ ఎంతో ఉపయోగమని అన్నారు. ఖమ్మంలో చదువుకునే సమయంలో పాఠశాల వారు పెయింటింగ్ కాంపిటేషన్‌కు తీసుకెళ్లిన సమయంలో నేను పెయింటింగ్ వేస్తుండగా అప్పటి కలెక్టర్ సిద్దార్థజైన్ నా పెయింటింగ్‌ను తిలకిస్తున్నారు. కాని కలెక్టర్ అని నాకు తెలియదు. తర్వాత ఉపాధ్యాయులు సిద్దార్థజైన్ కలెక్టర్ అని చెప్పడం జరిగింది. అప్పుడే నా మనసులో నేను ఎందుకు ఐఏఎస్ కాకూడదనే ఆలోచన తట్టింది. ఆ ఆలోచనతో ఆ పట్టుదలతోనే ఐఏఎస్ కావడమే ధ్యేయంగా ప్రిపరేషన్ ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం గ్రూప్ వన్‌లో ర్యాంకు సాధించాను. ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు కొనసాగుతా అని లక్ష్మీసాహితి తెలిపింది.

## సమాజ వికాసానికి దోహద పడాలి

**సంకెపల్లి శ్రీనివాసరెడ్డి**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి 30, ప్రభాతవార్త:



సమాజ వికాసానికి దోహద పడాలని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్ అన్నారు. స్థానిక బ్యాంక్ కాలనీ లోని సంస్థ కార్యాలయంలో ప్రముఖ రచయిత్రి సంకెపల్లి కీర్తన రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉగాది కవి సమ్మేళనం లో ఆయన ప్రసంగిస్తూ నూతన సంవత్సరం సమాజములో రుగ్మతలు నిర్మూలించబడి, ప్రేమ, అభిమానము, క్రమశిక్షణ, మానవత్వం అభివృద్ధి చెంది సమాజము అభివృద్ధి చెంది ప్రశాంతతో వికసించాలని కోరారు. ఈ సందర్భంగా కవులు తమ కవితా పఠనం చేయగా అందరిని ఘనముగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సంస్థ అసోసియేట్ అధ్యక్షులు డి.వెంకట రెడ్డి, విశిష్ట అతిథి గా గుర్రం సత్యనారాయణ, బొడ్డ వెంకయ్య , శ్రవిక, వైదృతి, నాగేంద్ర, నాగేశ్వర్ రావు, నీలం వెంకటేశ్వర్లు, గొలుగోపు కవిత, అమర్నాథ్, వీర స్వామి, శంకరా చారి, వినోద్ కుమార్, పాపయ్య, లక్ష్మి ్మ కాంతా రావు, కల్లూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## పీకేఓసీ-4లో వోల్వా బోల్తా

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 30:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4లో ఆదివారం వోల్వా బోల్తా పడింది. పీకేఓసీ-4లో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహించే దుర్గ కంపెనీకి చెందిన వోల్వా లోడింగ్‌తో వెళ్తూ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఉమి కాలేదు. ఇటీవల ఇదే దుర్గ కంపెనీలో ట్యాంకర్ బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్రంగా గాయపడినట్లు ఏరియా అధికారులు తెలిపారు.

# కవి సమ్మేళనాలు సాహిత్యాభిరుచిని పెంపొందిస్తాయి

*కోదాడ, మార్చి 30, (ప్రభాతవార్త):* కవి సమ్మేళనాలు సాహిత్యాభిరుచిని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. ఆదివారం ఉగాది సందర్భంగా స్థానిక శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయం లో ఏర్పాటు చేసిన సంగీత, సాహిత్య ఉగాది కవి సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవుల భావాలు కవితల రూపం లో సమాజాన్ని చైతన్య పరుస్తాయన్నారు. విశ్వావసు నామ సంవత్సరం ప్రజలకు సౌభాగ్యాలు తేవాలన్నారు. ప్రతి ఏడాది



శ్రీ గుంటి రఘు నాథస్వామి ఆలయ కమిటి వారు కవి సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. కాగా 30మంది కవులు కవితలు వినిపించి అలరించారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యం లో కవులను శాలువాలతో సన్మానించారు. సాహితీ వేత్త విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుడుగుంట్ల రంగయ్య, కవి సమ్మేళన కన్వీనర్ సేకు శ్రీనివాసరావు, కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, కిట్స్ కళాశాల డైరెక్టర్ సిహెచ్ నాగార్జున రావు, ఆలయ కమిటీ సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు, కొమరగిరి రంగారావు, ఆలయ పూజారి నల్లాన్ చక్రవర్తుల రాఘవాచార్యులు, జి ఎల్, కవులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

*నడిగూడెం, మార్చి 30, (ప్రభాత వార్త):* మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే తలంటు స్థానాలను గురించి గృహాల గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి అలంకరణ చేశారు. షడ్రుచులతో ఉగాది పచ్చడిని తయారు చేసుకుని సేవించారు. నడిగూడెం, సిరిపురం, రత్నవరం, శ్రీరంగాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, కాగిత రామచంద్రపురం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. నూతన తెలుగు సంవత్సరంలో జాతక చక్రాలు ఎలా ఉన్నాయో ఆదాయం ఖర్చు తదితర అంశాలను వేద పండితులైన ఆలయాల అర్చకులను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో వ్యవసాయం ఎలా ఉంటుంది వర్షాలు మంచిగా పడతాయా పంటలు మంచిగా పండుతాయా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మ, లక్ష్మీ నరసింహాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. భక్తులు తమ రాశి ఫలాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## సన్న బియ్యం పంపిణీకి ఏర్పాట్లు


*నడిగూడెం, మార్చి 30, (ప్రభాతవార్త):* నేడు మండలంలో చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి అధికారులు ఏర్పాటు చేశారు. తాసిల్దార్ సరిత సిబ్బంది ఈ మేరకు డీలర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఒక్కొక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందజేయనున్నారు. మండలంలోని 15 గ్రామాలలో ఉన్న చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం తెల్లకార్డులు కలిగిన వారు అందుకోనున్నారు. ఆదివారం హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో నేడు చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు అందజేయనున్నారు. అధికారులు అన్ని ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణం లో బియ్యాన్ని పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ షాపుల వద్ద మామిడి తోరణాలను ఏర్పాటు చేసి పండుగ వాతావరణం లో ప్రజలకు బియ్యం అందించేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం రేవంత్ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



*అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించనున్న రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా హుజూర్ నగర్ లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు అనంతగిరి మండలంలోని అన్ని గ్రామాల నుండి 60 బస్సుల్లో వివిధ వాహనాల్లో సుమారు3వేల మందికి పైగా కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



*మునగాల మార్చి 30 ప్రభాతవార్త:* మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయ లో పాఠశాల 4 వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు వార్షికోత్సవ వేడుకల సందర్భంగా చక్కటి సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వారికి ఎంతగానో ఆహ్లాదాన్ని పంచుతూ వారిలో ఉన్న సాంస్కృతిక సృజనాత్మకతను బయటకు తీసేందుకు ఉపయోగపడుతుందన్నారు, విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలన్నారు. భవిష్యత్తులో విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన కోరారు. విద్యార్థులు ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమంలో ప్రదర్శించిన తీరు చూపర్లకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ అర్వపల్లి ఉషారాణి ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, ఏవో ప్రభాకర్ రెడ్డి, నాదెళ్ల. గోపాలరావు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో బిఆర్ఎస్ ఉద్యమాన్ని ఆపలేరు

*అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:*



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధ పాలన కొనసాగిస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ లో ఏర్పాటుచేసిన సభకు సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బయ్యం పంపిణీ చేస్తే బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్తవారికి రేషన్ కార్డులు మంజూరు చేయకుండా ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏవీ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అరెస్టులతో ఉద్యమాలను, వ్యతిరేకతను ఆపలేరని అన్నారు. అరెస్టు అయిన వారిలో నాయకులు భూక్య బోసు, పూర్ణచంద్రరావు, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



*అనంతగిరి మార్చి 30 ప్రభాత వార్త:* నూతన తెలుగు సంవత్సరాధి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోనీ తెలంగాణ శబరిమల శ్రీ అయ్యప్ప సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరము పండితులచే పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, దండు రమేష్, గరిడేపల్లి ఉపేందర్, రామకృష్ణా చార్యులు, నందా చార్యులు తదితర పాల్గొన్నారు

## ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

*మునగాల మార్చి 30 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నూతన సంవత్సరాది ఉగాది ని గ్రామ గ్రామాన సందడి వాతావరణం నెలకొన్నది. ఉగాది సందర్భంగా రైతులు గోమాతలను పూజించడం జరిగింది. మండల కేంద్రంలోని రామాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని వారణాసి. కిషోర్ శర్మ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాది పలు రాశులకు కలిగేటువంటి సత్ఫలితాలు తెలిపారు. వాతావరణ మార్పులు ఆదాయ వ్యయాలు రాశుల వారీగా వివరించారు . ఈ కార్యక్రమంలో దేవినేని. సీతారామయ్య , దేవరం. వెంకటరెడ్డి, వంగవీటి. గురుమూర్తి, పివిడి ప్రసాద్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ,ఎలక. ప్రతాపరెడ్డి, బోనాల. వెంకటప్పయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## వెండి తమలపాకుల బహూకరణ



*నడిగూడెం, మార్చి 30, (ప్రభాతవార్త):* నడిగూడెం మండలం శ్రీరంగాపురం లో వేంచేసియున్న అభయాంజనేయ స్వామి ఆలయానికి ఖమ్మం జిల్లా , నేలకొండపల్లి మండలం చెన్నారం కు చెందిన కందిమల్ల నాగేశ్వరరావు, కృష్ణవేణి ,దంపతులు , ఆంజనేయస్వామి కి వెండి తమలపాకుల దండ ఆదివారం బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం కమిటీ చైర్మన్ అల్లు ప్రసాద్, కమిటీ సభ్యులు, ఉప్పలయ్య, సత్యనారాయణ, పుల్లయ్య, మంగయ్య, వీరబాబు, సైదులు, గోవిందు, రహీముద్దీన్ యాదగిరి ,హుస్సేన్ , రంగయ్య, తదితరులు సన్మానించారు. దాతలు ముందుకు వచ్చి అలా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్, గ్రామ పెద్దలు లింగయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభకు తరలిన జనం

*నడిగూడెం, మార్చి 30, (ప్రభాత వార్త) :* హుజూర్నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు మండలం నుండి ఆదివారం భారీగా జనం తరలి వెళ్లారు. గ్రామానికి ఒకటి రెండు వాహనాలను ఏర్పాటు చేసుకొని సభకు వెళ్లారు. ఆర్టీసీ బస్సులను కూడా ఏర్పాటు చేశారు. మండలంలోని 15 గ్రామాల నుండి ప్రజలు, పార్టీ శ్రేణులు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఉగాది వేడుకల సందడి

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వవసునామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలో ఇంటింటా ఆదివారం ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇష్ట దైవాలకు పూజలు చేసుకొని ఉగాది పచ్చడి, భక్ష్యభోజ్యాలు స్వీకరించారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఆలయాలకు వెళ్లి దేవతలను దర్శించుకొని పూజలు నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలోని సనాతన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కూడా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కుకున్నారు. అదేరోజు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ పూజారి వేణుగోపాలచార్యులు పంచాంగ శ్రవణం చేసారు. విశ్వవసునామ సంవత్సరంలో రాశుల వారీగా ఉన్న ఫలితాలను వివరించారు. ఈ వేడుకలో స్థానిక పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, యువకులు, రాజకీయ శ్రేణులు, రైతులు, లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## పట్టణంలో నగర సంకీర్తన

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. ఈమేరకు స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుండి మహిళలతో సహా సమితి ప్రతినిధులు ఊరేగింపుగా బయలు దేరి పట్టణ ప్రధాన వీధుల్లో రామ నామ సంకీర్తన చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. గూడూరు, గొల్లగూడెం, చంద్రగూడెం ప్రాంతాలలో ఈ నగర సంకీర్తన కొనసాగింది.




## శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం

*గూడూరు, మార్చి 30, ప్రభాతవార్త*



శ్రీరామనవమిని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలను ఆదివారం సాంప్రదాయ రీతిలో ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా ఉగాది పండుగ రోజు నుండి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం గూడూరులో గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. కాగా ఈ సంవత్సరం ఎప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ వేడుక నిర్వహించనున్న క్రమంలో స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ చేసారు. ఈమేరకు ఆలయ పూజారి వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో లక్ష్మణ, ఆంజనేయ సమేత సీతారామచంద్రస్వాముల దేవతామూర్తుల విగ్రహాలకు తిరుమంజనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి రోజు వరకు నిత్యపూజలు నిర్వహించనున్నారు

# ఘనంగా శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలు


*చౌటుప్పల్, మార్చి 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సర వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి కుండల్లో ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పంచాంగ పఠనం గావించారు. చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాగ పఠనం గావించి, ఉగాది పచ్చడి వితరణ గావించారు. అనంతరం ఏప్రిల్ 6న స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో నిర్వహించే శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో వేడుకల్లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, వర్కాల వెన్నెల రవి, పట్టణ ప్రముఖులు మంచికంటి భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, దాచెపల్లి ప్రకాష్‌గుప్తా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల శ్రీరాములు, కడారి కల్పన, మునుకుంట్ల సత్యనారాయణ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వర్కాల రాము, తాడూరి పరమేష్, పస్తం గంగరాములు, వడ్డగాని నర్సింహా, బొబ్బిళ్ల రాజేందర్, కొసనం రాంరెడ్డి, ఉప్పల కృష్ణగుప్తా, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, గోశిక బాలనర్సింహా, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య, మునుకుంట్ల జంగయ్యగౌడ్, పాశం రామాంజనేయులు, బండమీది ఎల్లయ్య, నల్ల పర్వతాలు, జక్కర్తి శేఖర్, ఊడుగు శ్రీశైలం, ఆలయ అర్చకులు రోహిత్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీవిశ్వావసు నామ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆలయ ఛైర్మన్ నాగిళ్ల రామచంద్రం, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, ఊదరి శ్యాంసుందర్, చింతల ప్రభాకర్‌రెడ్డి, ఉస్కాగుల శ్రీను, ఎలకరాజు మల్లేశ:ం, తూర్పునూరి నర్సింహాగౌడ్, ఆరుట్ల లింగస్వామి, చెవ్వగోని మహేష్, నకరికంటి శ్రీశైలం, గట్టు పవన్, నల్ల గణేష్, కానుగు నరసింహా, ఆలయ పూజారి సంతోష్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మదాస్ భరత్‌చంద్ర యువతకు స్ఫూర్తి ప్రధాత అని నల్లగొండజిల్లా ప్రఖ్యాత సోషల్‌సర్వీస్ అర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్‌షేక్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం చివరి రోజైన అదివారం 10మంది ముస్లీం కుటుంబాలకు సేమియా కిట్లు పంపిణీ చేసేందుకు అయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. పట్టణంలోనివిద్యానగర్ కాలనీలో మదాస్ భరత్ చంద్ర అర్థిక సహకారంతో అందజేసిన కిట్లను హమీద్ పంపిణీ చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లీం సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్థార్‌నాయబ్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

*.మాడుగులపల్లి, మార్చి 30ప్రభాతవార్త*

మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన టీ టీ డీ పి నాయకులు జడ రాములు యాదవ్, అత్యంత పవిత్ర మాసంగా భవించే మాసం ఇది, ఈ మాసం లో ముస్లిం లు శాంతి, ప్రశాంతత, ధాత్రుత్వం, ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకొని నూతన వస్త్రాలు ధరించి జరుపుకునే పవిత్ర రంజాన్ పర్వదినం సందర్బంగా ఉమ్మడి మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

### 23వ వార్డు ఇంచార్జి అరీఫ్

*మిర్యాలగూడ, మార్చి 30 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం అశోక్‌నగర్ 23వ వార్డులో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి మహమ్మద్ అరీఫ్ అధ్వర్యంలోఅదివారం ముస్లీం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా తోఫా అందజేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ వార్డులో నిరుపేద కుటుంబాలకు నిత్యావ సరుకులు పంపిణీ చేయడంతో పాటు కరోనా లాంటివిపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అపదలో ఉన్నఅభాగ్యులకు అపద్భాందవుడయ్యారని, సరస్వతీ పుత్రులకు తనవంతుగా అర్థిక సహాయం అందజేస్తూ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందరితో మమేకమవుతూ సేవా కార్యక్రమాల ద్వారా పలువురి మన్నలు పొందుతున్నట్లు తెలిపారు. వారి వెంట ముహమ్మద్ రఫీ, ఫేరోజ్, అఫ్జాల్, మొజ్, రౌఫ్‌మున్నా, జుబేర్‌లున్నారు.

## వేంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



*కేసముద్రం, మార్చి 30, ప్రభాతవార్త*

కేసముద్రం మండలంలోని అమీనాపురంలో కొలువై ఉన్న శ్రీ భూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఆదివారం సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు పోకల శ్రీనివాస్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయం నిర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పోకల రాంచరణ్‌వర్మ, ఆలయ పూజారి హరిఓం మిశ్రా, అర్చక బృందం, ఆలయ నిర్వాహకుడు కొనకటి హరీష్ పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా తెలిపారు. నెలరోజుల పాటు కఠినమైన నియమ నిష్టలతో, ఎంతో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదర సోదరీమణులు ఉపవాసాన్ని కొనసాగిస్తారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం రంజాన్ పండుగని పురస్కరించుకొని ముస్లిం లు తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాక్షించారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్ష,**

**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్**

**విశిష్ట ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

**తెలిపిన కలెక్టర్ సత్య శారద**

వరంగల్ కలెక్టరేట్ మార్చి 30 ప్రభాతవార్త:



ఎంతో నిష్ఠతో.. భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మతస్తులకు, జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ మాసం త్యాగం సహనానికి ప్రతీక

**అనుకుషాపూర్ లో ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త

రంజాన్ మాసం త్యాగానికి సహనానికి ప్రతీ కానీ యూత్ కాంగ్రెస్ కాటారం మండల ప్రధాన కార్యదర్శి కర్క ఉమాశంకర్ అన్నారు. ఆదివారం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కర్క ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఇఫ్తార్ విందును కొనసాగించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే మాసమే రంజాన్ మాసం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదు

**-అసాంఘీక కార్యకలపాలపై ప్రత్యేక నిఘా**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**-కాటారంలో కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించిన మంత్రి**

**-పోలీసు అధికారులను అభినందించిన మంత్రి శ్రీధర్‌బాబు**

కాటారం, మార్చి 30, ప్రభాతవార్త





మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌లను ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాత సహకరాంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతను పెడదోవ పట్టిస్తున్న మాదకద్రవ్యాలు, బెట్టింగ్ యాప్‌ల నియంత్రణపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. మాదకద్రవ్యాల నివారణకు ప్రభుత్వపరంగానే కాకుండా ప్రజల పరంగా తమవంతు బాధ్యత పోషించాలన్నారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల అనేక మంది మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేయడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. బెట్టింగ్ యాప్‌ల చేతిలో బలికావద్దని, పోలీస్, ఇతరత్రా శాఖల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంథని నియోజకవర్గంలోని పోతారంలో ఒవ్యక్తి బెట్టింగ్ యాప్ భారినపడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరో కుటుంబంలో జరుగకుండా చర్యలు తీసుకుంటున్న మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మాదకద్రవ్యాలను ఉపేక్షించబోమని వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్న కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను ఇట్టే శోధించవచ్చని, మంథనిలో గట్టు వామన్‌రావు దంపతుల హత్య జరిగినప్పుడు సరైన ఆధారాలు లేకపోవడంతో అనేక మంది నిందితులు తప్పించుకున్నారని మంత్రి అన్నారు. ఇసుక లారీల ద్వారా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోలీసులు, రవాణా వాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం ఇసుక రవాణా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. ఈప్రాంతంలో ప్రభుత్వ భూమి లేకపోవడంతో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేయడ పట్ల ఎస్పీ కిరణ్ ఖరే, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ ఈ.నాగార్జున రావు, ఎస్సై మ్యాక అభినవ్‌లను మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్సైలు శ్రీనివాస్, మహేందర్ కుమార్, నరేష్, పవన్, తమాషా రెడ్డి, రమేష్, గీతా రాథోడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదివాసీగ్రామాలకు,,,,అడ్డగోలు రోడ్లా,,,?!!

ఏడాది కావస్తుంది రోడ్డే పూర్తి కాలేదు,కోట్లువెచ్చించిన లక్షంనెరవేరలే రోడ్డుపైమొరం పోశారు వదిలేర ని ఆదివాసీల ఆరోపన. పనులపేరుతొ కోట్లు దుర్విని .యేగం.తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి30) ఆదివాసీ గిరిజనులు నివశించే గ్రామాలకు నిర్మించేది అడ్డగోలు రోడ్లా? అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. మండలంలోని కొడిశల నుంచి లింగాలకు ప్రభుత్వం బీటీరోడ్ ను ఏడాది కిందట మంజూరి చేసింది ఆర్ అండ్ బి శాఖ ద్వార నిధులను మంజూరి చేశారని గిరిజన ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్ ఈరోడ్డువైపు చూడటం లేదని, ఆర్ అండ్ బి శాఖ అదికారులు కూడ పట్టించుకోవడం లేధని ఆరోపించారు. గిరిజనులు, ప్రజాప్రతినిధులు, వార్డునెంబర్లు, మహిళసంఘాలు రోడ్డు వద్ద నిరసన ప్రదర్సన చేశారు. కొడిశల నుంచి లింగాల దాక మొరం పోసి తారుపోయకుండా వదిలివేశారన్నారు. పోసినమొరం కూడచదును చేయలేదు. వాహనాలు బోల్తాపడటం, యాక్సీడెంట్ కావడం జరుగుతుందన్నారు. రోడ్డుపనులను



పూర్తిచేయలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజనులు నివశించే గ్రామాలకు అడ్డగోలు రోడ్లా అనిప్రశ్నిస్తున్నారు. గిరిజనులు అంటె కంట్రాక్టర్లు అధికార్లు కుమ్మక్కైనట్లు కనిపిస్తుందని ద్వజమెత్తారు. కోట్లాది రూపాయలతొ చేపట్టిన రోడ్డుపనులను మద్యలొ ఆపివేసి వేరె మండలంలొ పనులు చేయడం ఏమిటి? అని గిరిజనులు అంటున్నారు. వారంరోజులలొ లింగాల రోడ్డుపనులు ప్రారంభించక పోతె పలుగ్రామాల గిరిజనులు జిల్లాకేంద్లానికి వెళ్లికలెక్టర్ ను కలిసి పిర్యాదు చేస్తామని తెలిపారు. లింగాల రోడ్డు ద్వార బందాల, బొల్లెపెల్లి, నర్సాపురం, బోటిలింగాల, మామిడిగూడెం, దుబ్బగూడెం, అల్లిగూడెం, మరికొన్నిగ్రామాల గిరిజన ప్రజలు, రైతులు, యువకులు నిత్యం పనులకోసం తాడ్వాయి,పస్రాకు, ములుగు, వరంగల్ కు వెల్లుతుంటారన్నారు. కోట్లరూపాయలు కాంట్రాక్టర్లు పనులపేరుతొ దుర్వినియేగం చేస్తున్నారని ఆరోపించారు